

పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలంగా వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :26 | సంచిక :88 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | శనివారం 08 ఆగస్టు 2026 | పేజీలు :12 | వేల రూ5 /-


## ఆందోళన వద్దు..
# నేను మీతోనే ఉన్నా

**ప్రధాని మోదీ**

**ఇంటర్నెట్ డెస్క్:** ప్రజాస్వామ్యానికి పార్లమెంట్ అత్యున్నత దేవాలయమని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల జరుగుతున్న ఆందోళనలు, అంతరాయాలతో కొత్తగా ఎన్నికైన ఎంపీలకు మాట్లాడే అవకాశం దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభ సజావుగా సాగాలని, ప్రతి సభ్యుడూ తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశమివ్వాలన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎన్‌డీఏ ఎంపీలతో శుక్రవారం నిర్వహించిన అల్పాహారం కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ చరిత్రను




అధ్యయనం చేయాలని

- మిగతా3లో

# లెక్క తేలింది....ఎస్ ఐ ఆర్

## 56 లక్షల తొలగింపు.. పెండింగ్ లో19 లక్షలు

**హైదరాబాద్, ఆగస్టు7:**తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియలో తుది దశకు చేరుకుంది. ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది ఓటర్లను తొలగింపు కోసం గుర్తించగా.. మరో 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్ కోసం పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తిగా ఇతర ప్రాంతాలకు మారినవారు.. చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లు ఉన్నవారు, గుర్తించలేని ఓటర్లు.. ఈ తొలగింపు జాబితాలో ఉన్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆగస్ట్ 10లోపు పెండింగ్ ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత లెక్క తేలుతుందని అధికారులు తెలిపారు.తెలంగాణలో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) శరవేగంగా కొనసాగుతోంది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటివరకు సుమారు 56 లక్షల మంది




ఓటర్లను తొలగింపు కోసం

- మిగతా3లో

## చేనేత కార్మికుల సంక్షేమమే
# ప్రభుత్వ లక్ష్యం...

**: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, ఆగస్టు 7:** చేనేత కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. పీపుల్స్ ప్లాజాలో 100కు పైగా చేనేత స్టాల్స్ ప్రారంభించినట్లు తెలిపారు. ఆగస్టు 7 నుంచి 16 వరకు చేనేత వస్త్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత పురస్కార గ్రహీతలను సత్కరిస్తామని చెప్పారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేసి నేతన్నలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి చేనేత ప్రతీకన్నారు. గద్వాల, పోచంపల్లి, నారాయణపేట చేనేతకు ప్రపంచస్థాయిలో గుర్తింపు ఉందని మంత్రి తెలిపారు. చేనేత కార్మికుల జియో ట్యాగింగ్‌లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. IIHT ద్వారా యువతకు ఆధునిక చేనేత నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 'నేతన్న భరోసా' కింద ఏడాదికి రూ.18 వేల ఆర్థిక సాయం అందజేస్తున్నామని, 'నేతన్నకు భద్రత' పథకంలో రూ.5



లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. చేనేత రుణమాఫీకి రూ.49.27 కోట్లు విడుదల చేశామన్నారు. చేనేత రంగానికి మొత్తం రూ.980 కోట్లు ప్రభుత్వ విడుదల చేసినట్లు చెప్పారు. వేములవాడ యార్న్ డిపో ద్వారా 3096 మెట్రిక్ టన్నుల నూలు సరఫరా అవుతోందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న చేనేత సహకార సంఘాల ఎన్నికల నిర్వహిస్తామన్నారు. రైతన్నకు, నేతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు.



## రాష్ట్రంలో త్వరలో
## డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్

**మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్:**సోమాజిగూడ ఐటీసీ కాకతీయ హోటల్ లో నిర్వహించిన "ఏఐ ట్రాన్స్ఫర్మేషన్ కాంక్లేవ్--తెలంగాణ"ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డిజిటల్ పాలనను మరింత బలోపేతం చేసేందుకు త్వరలో డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్ను ప్రారంభిస్తామని తెలిపారు. బ్లాక్చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ సేవలు, 20కి పైగా శాఖలను అనుసంధానించే రియల్టైమ్ గవర్నమెంట్ డ్యాష్బోర్డ్లు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. టీ-ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు డిజిటల్ కనెక్టివిటీ విస్తరణతో పాటు ఏఐ ఆధారిత పౌర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌కు కేటీఆర్
# బహిరంగ లేఖ!

**జాతీయ చేనేత దినోత్సవం వేళ రేవంత్‌కు కేటీఆర్ లేఖ**

**నేతన్న బీమా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలను ఆపేశారని మండిపాటు**

**రద్దు చేసిన సంక్షేమ పథకాలను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్**

జాతీయ చేనేత దినోత్సవం వేళ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వేలాది చేనేత కుటుంబాలకు ఆర్థిక ధీమానిచ్చిన 'నేతన్న బీమా', 'నేతన్నకు చేయూత' వంటి గొప్ప పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి నేతన్నలను కోలుకోలేని



దెబ్బతీసిందని తన లేఖలో ఆయన మండిపడ్డారు. బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫారాల తయారీ ఆర్డర్లను పక్కనబెట్టి, కమీషన్ల కోసం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ.18 వేల ఆర్థిక సాయం, రూ.లక్ష వ్యక్తిగత రుణమాఫీ, 5 శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బోర్డులను రద్దు చేసి, జీఎస్టీ విధించి దెబ్బతీస్తే.. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పథకాలను నిలిపివేసి నేతన్నలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కక్షపూరిత వైఖరి వీడి, రద్దు చేసిన పథకాలను తక్షణమే పునరుద్ధరించి నేతన్న కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రూ.5 కోట్ల అంశానికి రూ.54 కోట్ల పెనాల్టీపై
# మంత్రులు కోమటిరెడ్డి, వివేక్ ఆగ్రహం

**రోడ్ల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై ఉన్నత స్థాయి సమీక్ష**

**కాంట్రాక్టర్ ఆత్మహత్యకు కారణమైన అధికారిపై చర్యలు తీసుకోవాలన్న కోమటిరెడ్డి**

**కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరిక**

రోడ్డు పనులు చేపట్టే చిన్న కాంట్రాక్టర్లపై మైనింగ్ శాఖ అధికారులు పది రెట్ల వరకు అతిగా పెనాల్టీలు విధించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సచివాలయంలో రహదారుల నిర్మాణం, కాంట్రాక్టర్ల ఇబ్బందులపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో వారు మాట్లాడారు. రూ.5 కోట్ల విలువైన అంశానికి ఏకంగా రూ.54 కోట్లు పెనాల్టీ విధించడం అత్యంత దారుణమని, కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆత్మహత్యకు కారణమైన అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి వివేక్‌ను కోమటిరెడ్డి కోరారు. అక్రమ మైనింగ్ చేసేవారిని వదిలేసి, రోడ్ల పనులు చేసే అమాయక కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మంత్రులు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హ్యామ్ మోడల్ రోడ్ల పనులను వేగవంతం చేసి, 2028 నాటికి రాష్ట్రంలో అద్దం లాంటి రోడ్లు నిర్మించడమే లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణానికి అవసరమైన




ఇసుక, మెటల్ పర్మిషన్ల పేరుతో వేధించవద్దని, కాంట్రాక్టర్ల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని మైనింగ్ శాఖ అధికారులను మంత్రి వివేక్ ఆదేశించారు.

## వర్షాల కోసం తెలంగాణ
## ప్రభుత్వం వరుణయాగం.. ముహూర్తం ఫిక్స్

**ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం**

**యాగం నిర్వహించనున్న యాదగిరిగుట్ట ఆలయ వేద పండితులు, అర్చకులు**

**పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి**



రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

## ఆ మూడు రోజులు ఉభయ సభలకు
# హాజరుకావాల్సిందే..

**కాంగ్రెస్ ఎంపీలకు విప్ జారీ..**

**న్యూఢిల్లీ:** వివాదాస్పద ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా తమ పార్టీకి చెందిన ఉభయ సభల ఎంపీలకు కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై ప్రభుత్వం చర్చ చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో రాజ్యసభ, లోక్‌సభ రెండింటిలోనూ కాంగ్రెస్ ఎంపీలు తప్పనిసరిగా హాజరు కావాలని అధిష్ఠానం స్పష్టం చేసింది. ఆగస్టు 10, 11, 12 తేదీల్లో తమ తమ సభల్లో తప్పనిసరిగా హాజరు కావాలని పార్లమెంటు సభ్యులను కోరింది. ఈ మేరకు రాజ్యసభలోని కాంగ్రెస్ చీఫ్ విప్ జైరామ్ రమేశ్ విప్ జారీ చేశారు. ఈ సందర్భంగా 2026 ఆగస్టు 10, 11, 12 తేదీల్లో రాజ్యసభలో చాలా ముఖ్యమైన



అంశాలను చర్చకు తీసుకోనున్నట్లు జైరామ్ రమేశ్ తెలిపారు. ఆయా తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి సభ వాయిదా పడే వరకు

- మిగతా3లో

## గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం
# కమలం, హస్తం వ్యూహాలు

**హైదరాబాద్, ఆగస్టు 7:**తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ప్రారంభం కాబోతోంది. హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్, అలాగే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతోంది. రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్ కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల తరహాలో ఉండవు. ప్రతి ఆరేళ్లకు ఒకసారి పాత ఓటర్ల జాబితా రద్దయి కొత్తగా ఫారం-18 ద్వారా ఓటర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ పార్టీ అయితే ముందుగానే తమ అభ్యర్థిని ఖరారు చేస్తుందో, ఆ నాయకుడే సొంత వ్యయంతో, నెట్‌వర్క్‌తో పట్టభద్రులతో ఫారాలు పూర్తి చేయించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఓటర్ల నమోదులో ఆధిక్యత సాధించిన అభ్యర్థికే ఎన్నికల్లో మొదటి



ప్రాధాన్యత ఓట్లు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి అభ్యర్థుల పోటీ తీవ్రంగా

- మిగతా3లో

# సంపాదకీయం

## ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే

ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఎక్కడ చూసినా జెన్‌జీ, జెన్ ఆల్ఫా గురించి మాటలే. 25 ఏళ్ల లోపు వయసున్న తరం దేశ భవిష్యత్తును నిర్ణయించేవారు అనే అవగాహన పెరిగింది. దీంతో ఆర్ఎస్ఎస్(రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) కూడా జెన్‌జీ కోసం పాకులాడుతుందన్న వార్తలు వస్తున్నాయి. అందుకే యువత వైపు దృష్టి పెట్టిందని చర్చలు జరుగుతున్నాయి. ముంబైలోని నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో జరుగుతున్న ఒక యువ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొనడం ఈ చర్చను మరింత పెంచింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది ఐఐఎంయూఎన్ (ఇండియాస్ ఇంటర్నేషనల్ మూవ్‌మెంట్ టు యునైటెడ్ నేషన్స్). రిషభ్ షా స్థాపించిన ఈ సంస్థ 15 ఏళ్లుగా యువతలో నాయకత్వం, భారతీయ దృక్పథం, ప్రపంచ సమస్యలపై చర్చలు ప్రోత్సహిస్తోంది. ప్రతీ సంవత్సరం యూత్ కార్యక్రమాలు నిర్వహించే ఈ సంస్థ ఈసారి 100కు పైగా ప్రధాన పట్టణాల నుంచి 15 నుంచి 19 ఏళ్ల వయసున్న వేలాది మంది విద్యార్థులను ఎంపిక చేసింది. నాలుగు రోజుల కార్యక్రమంలో వసతి సౌకర్యాలతో శిక్షణ, చర్చలు జరుగుతాయి. చివరి రోజు మోహన్ భగవత్ జెన్‌జీపై ప్రసంగించి, సంభాషణ జరపడం ప్రత్యేకం. భారత్ భవిష్యత్‌గా పిలిచే యువత నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా నిరుద్యోగం, విద్యారంగంలో విపరీతమైన ఖర్చులు, ప్రభుత్వ సంస్థలపై నమ్మకం తగ్గడం వంటి అంశాలు యువతను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో యువత సమస్యలను జాతీయ స్థాయిలో చర్చకు తీసుకురావడానికి కాక్రోచ్ జనతా పార్టీ ఒక భారీ కార్యాచరణ చేపట్టింది. క్యాబోల్తీ పబ్లిక్‌పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్టు ఆ సంస్థ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీజేపీ తన భవిష్యత్ ప్రణాళికలను, జాతీయ కార్యవర్గాన్ని వెల్లడించింది. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో యువతతో మమేకమవ్వడమే ఈ ప్రచార ముఖ్య ఉద్దేశమని సంస్థ స్పష్టం చేసింది. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారే ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలు, పార్లమెంటు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ ప్రచారం నాలుగు అంశాంపై దృష్టి పెట్టింది. దేశంలో విద్యావంతులైన యువతకు ఉద్యోగాలు లభించకపోవడం అతి పెద్ద సమస్యగా మారింది. పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్‌లలో ఫీజులు ఆకాశాన్ని తాకుతున్నాయి. విద్య అనేది ప్రాథమిక హక్కు అయినప్పటికీ, అది నేడు ఒక వ్యాపారంగా మారి విద్యార్థులపై అప్పుల భారాన్ని మోపుతోందని సీజేపీ ఆరోపించింది. న్యాయవ్యవస్థలో సామాన్యులకు జరుగుతున్న జాప్యం, మీడియా సంస్థలు ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజల గొంతుకను వినిపించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో నమ్మకం తగ్గుతోందని దీప్కే పేర్కొన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన, ఈ20 ఇంధన విధానం, దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందుల గురించి యువతకు అవగాహన కల్పించడం.వచ్చే నెల నుంచి క్యా బోల్తీ పబ్లిక్ ప్రచారం దేశవ్యాప్తంగా ప్రారంభంకానుంది. సీజేపీ బృందం దేశంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి యువతతో నేరుగా సంభాషిస్తుంది. వారి ఫిర్యాదులు, అంచనాలు, వారు ఎలాంటి రాజకీయాన్ని కోరుకుంటున్నారు అనే విషయాలను తెలుసుకోవడానికి ఈ పర్యటనలు దోహదపడతాయి. ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ద్వారా ఎవరైనా ఉచితంగా సీజేపీలో సభ్యులుగా చేరవచ్చు. అయితే సభ్యత్వం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే నమ్మవద్దని, ఇది పూర్తిగా ఉచితమని సీజేపీ స్పష్టం చేసింది. ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపించడానికి13 మంది సభ్యులతో కూడిన తొలి జాతీయ కార్యవర్గాన్ని సీజేపీ ప్రకటించింది. జాతీయ కన్వీనర్‌గా అభిజీత్ దీప్కే, కో- కన్వీనర్లుగా అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ ను నియమించారు. ఈ బృందం గతంలో జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో కీలక పాత్ర పోషించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంలో ఈ నిరసనలే మలుపుగా మారాయని దీప్కే గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా ప్రజల గొంతుకను వినిపిస్తూ పాలకులను నిలదీస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీజేపీ తనను తాను ఒక రాజకీయ పార్టీగా పిలుచుకున్నప్పటికీ, అది ఎన్నికల బరిలోకి దిగే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక పబ్లిక్ ప్రెజర్ గ్రూప్‌గా మాత్రమే కొనసాగనుంది. దేశానికి మరో రాజకీయ పార్టీ కంటే నిరంతరం ప్రజల తరఫున పోరాడే ఒక ప్రజా ఉద్యమం అవసరమని అభిజీత్ దీప్కే అభిప్రాయపడ్డారు. " మనం ఎవరికి వ్యతిరేకంగా పోరాడుతున్నామో, కాలక్రమేణా మనం కూడా అలాగే మారిపోకుండా ఉండటమే మన ముందు ఉన్న అతి పెద్ద సవాల్" అని దీప్కే తన సహచరులకు హితబోధ చేశారు. మరో వైపు జెన్-జీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద యువజన సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అధ్యక్షుడు మోహన్ భగవత్ పాల్గొన్నారు. 'భారతీయ విధానంలో ప్రపంచాన్ని ఏకం చేయడంలో యువత పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జెన్-జీ మనవాళ్లేనని, వారు నిరసనలు చేస్తుంటే స్పందించి పరిష్కరించాలని అన్నారు. ఆందోళనలు చేసినంత మాత్రాన వారు దేశద్రోహులు కాదని, మన భవితని భగవత్ ఉద్ఘాటించారు."ఒకవేళ జెన్- జీ ఆందోళన చేస్తే వారు ఖచ్చితంగా దేశ ద్రోహులు కాదు.. వాళ్లు మన వాళ్లే.. దేశానికి భవిత" అని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. అయితే, యువత ఆందోళనలు చేయొద్దని తాను చెప్పడం లేదని, ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేయడానికి నిర్దిష్టమైన మార్గాలు ఉంటాయని ఆయన తెలిపారు. "ప్రస్తుత తరంతో పోల్చితే జెన్- జీ, జెన్- అల్ఫా అత్యంత నిజాయితీ ఉన్నవారిని భావిస్తున్నాను.. దేశభక్తి, సేవాభావాలకు సంబంధించిన పిలుపులకు వారు ఎంతో హృదయపూర్వకంగా స్పందిస్తారు" అని చెప్పారు. "నన్ను గుడ్డిగా నమ్మమంటే.. నేను జెన్ జీను నమ్ముతాను" అని వారికి తన మద్దతును ప్రకటిస్తూ భగవత్ అన్నారు.

# 482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు

**మోడీ టూర్ పై రాజ్యసభలో కేంద్రం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు



దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు. దీని కోసం 55. 83 కోట్లు ఖర్చు చేశారు. 2023లో ఆరు దేశాల్లో పర్యటనకు అయిన ఖర్చు 93. 63 కోట్లు. 2024లో 109.51 కోట్లు ఖర్చు చేసి 11దేశాల్లో పర్యటించారు. 2025లో 187.83 కోట్లతో 11 పర్యటనలు చేశారు. 2026 జూన్ వరకు ఆరు పర్యటనలు చేశారు. దీని కోసం చేసిన ఖర్చు 187.33 కోట్లు. మొత్తంగా ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్2025 వరకు ప్రధాని మొత్తంగా 38 పర్యటనలు చేశారు. ప్రధాని పర్యటనలు కేవలం దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలకే పరిమితం కాలేదని, అవి ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ పర్యటనల సందర్భంగా కుదుర్చుకున్న ఎంవోయూలు వివిధ రంగాల్లో విదేశీ పెట్టబడులకు మార్గం సుగమం చేస్తున్నాయని వెల్లడించింది. అయితే ఈ లెక్కలను విశ్లేషించేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రధాని పర్యటనల ఖర్చుకు, వచ్చిన పెట్టుబడులకు మధ్య చూపిస్తున్న కేవలం ఒక పోలిక మాత్రమే. వచ్చిన పెట్టుబడులన్నీ నేరుగా ప్రధాని పర్యటన ద్వారా వచ్చినవని ప్రభుత్వం ఎక్కడా నేరుగా చెప్పలేదు. విదేశీ పెట్టబడులు అనేది దేశ ఆర్థిక విధానాలు, మార్కెట్ పరిస్థితులు, ప్రపంచ ఆర్థిక గమనంపై కూడా ఆధారపడి ఉంటాయి.

# జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:** అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు సీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది.అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను



వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది.మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

# లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ

**విజయవాడ, ఆగస్టు 7:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్ట్‌లకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం



చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కల్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

# కలెక్టరేట్ ను ముట్టడించిన బీసీ విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్:** ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడించింది. లక్డికపుల్ రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో కలెక్టరేట్ కార్యాలయంలో ముందు నాయకులు బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు పగిళ్ళ సతీష్ , బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్ లు మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయలనే కుట్రను ముఖ్యమంత్రి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని , 10 వేల ర్యాంక్ నిబంధనను ఎత్తివేయలన్నారు. ఆగస్టు 15 వరకు 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోతే , ముఖ్యమంత్రి ఇంటిని వేలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని వారు హెచ్చరిం ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిసి విద్యార్థి సంఘం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడించింది. లక్డికపుల్ రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చిన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీనితో కలెక్టరేట్ కార్యాలయంలో ముందు నాయకులు బకాయిలు

చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు పగిళ్ళ సతీష్ , బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేశ్ లు మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయలనే కుట్రను ముఖ్యమంత్రి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలని , 10 వేల ర్యాంక్ నిబంధనను ఎత్తివేయలన్నారు. ఆగస్టు 15 వరకు 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకపోతే , ముఖ్యమంత్రి ఇంటిని వేలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# ఆశ్చర్యపరుస్తోన్న సరళా సాగర్ ప్రాజెక్టు...

**వరంగల్, ఆగస్టు 7:**తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి--నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి--నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది.1940 చివరలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు ఈ ప్రాజెక్టును రూపొందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో సైఫన్ టెక్నాలజీని చూసిన తర్వాత, దానిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించారు. తల్లి సరళాదేవి పేరు మీద ఈ ఆనకట్టకు పేరు పెట్టారు. 1949లో పునాదులు వేయబడి 1959లో పూర్తయిన ఈ ప్రాజెక్టు స్వాతంత్ర్యానంతర కాలంలోనే సాగునీటి రంగంలో కొత్త మార్గం చూపింది. ఇది కేవలం నీటి నిల్వ కాకుండా, మానవ ప్రమేయం లేని ఆటోమేటిక్ వ్యవస్థగా రూపొందింది.సాధారణ ఆనకట్టల్లో గేట్లు తెరిచి మూయాల్సి వస్తుంది. కానీ ఇక్కడ క్యూ



ఆకారంలోని గొట్టాలు (సైఫన్లు) అమర్చబడ్డాయి. ఇవి ఫిజిక్స్‌లోని వాక్యూమ్ సూత్రం మీద ఆధారపడి పనిచేస్తాయి. డ్యాంలో నీటి మట్టం నిర్ణీత స్థాయిని దాటగానే గొట్టాల్లోకి నీరు చేరుతుంది. మరింత పెరిగితే గాలి పూర్తిగా బయటకు వెళ్లి శూన్యత ఏర్పడుతుంది. ఆ ప్రెజర్ తేడా వల్ల నీరు వేగంగా కిందకు లాగబడి నదిలోకి ప్రవహిస్తుంది. నీటి మట్టం తగ్గగానే గాలి తిరిగి ప్రవేశించి ప్రవాహం ఆగిపోతుంది. ఇలా గేట్లు, మోటార్లు లేదా మానవ నియంత్రణ అవసరం లేకుండా పూర్తి స్వయంచాలకంగా నడుస్తుంది.ఆసియాలో ఇలాంటి సైఫన్ వ్యవస్థ ఉన్న ప్రాజెక్టుల్లో ఇది రెండోది. చిన్న సామర్థ్యం (సుమారు 0.5 టీఎంసీ) ఉన్నప్పటికీ, వేల ఎకరాల సాగుకు మద్దతు ఇస్తూ స్థిరమైన నీటి నిర్వహణకు ఉదాహరణగా నిలుస్తోంది. సుమారు 4,500 ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు స్థానిక రైతులకు జీవనాధారంగా మారింది. వర్షాధార ప్రాంతాల్లో నీటి లభ్యతను నిర్ధారించడం ద్వారా పంటల ఉత్పాదకతను పెంచింది. ఇలాంటి సహజ ఆధారిత పరిష్కారాలు నేటి కాలంలో మరింత అవసరం. వాతావరణ మార్పులు, విద్యుత్ కొరత, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో సరళా సాగర్ లాంటి మోడళ్లు స్ఫూర్తినిస్తాయి.ఈ వ్యవస్థ గురుత్వాకర్షణ, వాతావరణ పీడనం, శూన్యత వంటి ప్రాథమిక సూత్రాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. నీరు పైనుంచి కిందకు ప్రవహించే సహజ ధోరణిని నియంత్రించడం ద్వారా వరద నీటిని సురక్షితంగా విడుదల చేస్తుంది. ఇది పర్యావరణపరంగా కూడా లాభదాయకం. విద్యుత్ వినియోగం లేకపోవడం, యంత్రాల నిర్వహణ ఖర్చు తగ్గడం, దీర్ఘకాలిక మన్నిక పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఆధునిక ఇంజనీర్లు ఈ సాంకేతికతను చూసి ఆశ్చర్యపోవడం సహజం, ఎందుకంటే ఇప్పటి అధునాతన సెన్సార్లు, కంప్యూటర్ నియంత్రణలు లేకుండానే దశాబ్దాలుగా నమ్మకంగా పనిచేస్తోంది.సరళా సాగర్ కేవలం ఒక ఆనకట్ట కాదు. ఇది మానవ ఆలోచన, ప్రకృతి శక్తుల సమన్వయానికి ప్రతీక. విదేశీ సాంకేతికతను స్థానిక అవసరాలకు అనుగుణంగా మార్చి, దీర్ఘకాలం నిలిచే వ్యవస్థను సృష్టించడం దీని గొప్పతనం. ఆధునిక ప్రాజెక్టులు సంక్లిష్ట యంత్రాలపై ఆధారపడుతున్నప్పుడు, ఇలాంటి సాధారణమైన కానీ సమర్థవంతమైన పరిష్కారాలను పునఃసమీక్షించాల్సిన అవసరం ఉంది.

# టెక్నో, ఒలింపియాడ్, ఇంటర్నేషనల్ పేర్లపై విద్యశాఖ నిఘా...

**హైదరాబాద్, ఆగస్టు 7:**మీరుండే ఏరియాలోనో, ఊర్లోనో ఉండే ప్రైవేటు స్కూల్స్ పేర్లను ఎప్పుడైనా గమనించారా..? కచ్చితంగా ప్రైవేట్ స్కూల్ పేర్లలో ఇంటర్నేషనల్, టెక్నో, ఒలింపియాడ్, టాలెంట్ వంటి పదాలు కనిపిస్తాయి. అయితే అటువంటి పదాలను స్కూల్ నేమ్ బోర్డులో వాడొద్దనే రూల్ ఉందనే విషయం తెలుసా..? అటువంటి పేర్లు ఉపయోగించరాదని రాష్ట్ర ప్రభుత్వం 2009లో జారీ చేసిన జీవో నెం.91 స్పష్టంగా పేర్కొన్నప్పటికీ.. చాలా జిల్లాల్లో ఇప్పటికీ వందలాది పాఠశాలలు ఈ నిబంధనను ఉల్లంఘిస్తున్నట్లు తేలింది. ప్రభుత్వం నిషేధించిన ఈ పేర్లను కొనసాగిస్తూ కొన్ని విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యాశాఖ అధికారిక డేటాబేస్ ఆధారంగా నిర్వహించిన విశ్లేషణ ప్రకారం.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని మొత్తం 3,697 పాఠశాలల్లో కనీసం 601 స్కూల్స్ అంటే దాదాపు 16.3 శాతం విద్యాసంస్థలు, నిషేధిత పదాల్లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ పదాలను తమ పేర్లలో కొనసాగిస్తున్నాయని తేలింది. వీటిలో అత్యధికంగా మోడల్ అనే పదం 210 పాఠశాలల పేర్లలో ఉండగా.. టాలెంట్ 73, ఇంటర్నేషనల్ 72 పాఠశాలల పేర్లలో కనిపించింది. అదనంగా కాన్సెప్ట్, ఎక్సలెన్స్, బ్రిలియంట్, క్రియేటివ్ వంటి పదాలు కూడా విస్తృతంగా వినియోగంలో ఉన్నట్లు గుర్తించారు.2009లో జారీ చేసిన జీవో-91 ప్రకారం.. ఇటువంటి పేర్లు పాఠశాలలు పెట్టుకుంటే ఇతర సంస్థల కంటే మెరుగైన విద్య అందిస్తున్నాయనే తప్పుడు అభిప్రాయాన్ని తల్లిదండ్రుల్లో కలిగిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. ఈ పేర్లను ఆధారంగా చేసుకుని అధిక ఫీజులు



వసూలు చేసే అవకాశం ఉందన్న కారణంతో ఈ నిబంధన తీసుకొచ్చారు. అయినప్పటికీ దాదాపు 17 సంవత్సరాలు గడిచినా ఆ ఉత్తర్వుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. విద్యావేత్తలు ఈ ధోరణిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ తరహా పేర్లు విద్యా నాణ్యతకు కొలమానం కావని, కేవలం తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఉపయోగించే మార్కెటింగ్ వ్యూహాలేనని మాజీ జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ శాంతా సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్య కూడా ఒక వస్తువులా మారిపోయిందని, పిల్లలకు మంచి విద్య అందించాలనే తల్లిదండ్రుల ఆకాంక్షను కొందరు విద్యాసంస్థలు బ్రాండింగ్ ద్వారా వినియోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై శేఖర్ రావు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్నేషనల్, మోడల్, టెక్నో వంటి పదాలను చూసి చాలా మంది తల్లిదండ్రులు ఆ పాఠశాలలు మెరుగైన విద్య అందిస్తాయని భావిస్తున్నారని, కొందరు యాజమాన్యాలు ఈ అభిప్రాయాన్ని మార్కెటింగ్ సాధనంగా ఉపయోగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటి అమలులో నిర్లక్ష్యం కనిపిస్తోందని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని అంటున్నారు.ఈ విషయంపై హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య స్పందిస్తూ.. రెండు సంవత్సరాల క్రితం నిబంధనలను ఉల్లంఘించిన పలు పాఠశాలలకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత కొన్ని విద్యాసంస్థలు తమ పేర్లను మార్చుకున్నాయని..ప్రస్తుతం కొత్తగా గుర్తింపు కోసం వచ్చే పాఠశాలలకు నిషేధిత పదాలతో పేర్లకు అనుమతి ఇవ్వడం లేదని చెప్పారు. ఇదిలా ఉండగా, కొందరు తల్లిదండ్రులు కూడా పాఠశాల పేర్లు తమ నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయని అంగీకరిస్తున్నారు. ఇంటర్నేషనల్, టెక్నో వంటి పదాలు కనిపిస్తే అక్కడ మెరుగైన పాఠ్యాంశాలు, ఆధునిక సౌకర్యాలు ఉంటాయని చాలామంది భావిస్తారని చెబుతున్నారు.మరోవైపు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ రాజు మాత్రం కేంబ్రిడ్జ్ లేదా ఐబీ సిలబస్ బోధించే పాఠశాలలు ఇంటర్నేషనల్ అనే పదాన్ని ఉపయోగించడంలో తప్పు లేదని అభిప్రాయపడ్డారు. అయితే కేవలం పేరు ఆధారంగా కాకుండా పాఠశాల బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నాణ్యత, విద్యార్థుల ఫలితాలు వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

# కేసులకు భయపడేది లేదు.. ప్రజల పక్షాన పోరాడుతాం

**: మంచిర్యాల కోర్టుకు హాజరైన బాల్క సుమన్**
**క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటన కేసు**
**కోవా లక్ష్మితో కలిసి కోర్టుకు హాజరైన బాల్క సుమన్**
**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు పోరాటం ఆపబోమని వ్యాఖ్య**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల ఘటనపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ఆయన ఈరోజు మంచిర్యాల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం తదుపరి విచారణను సెప్టెంబర్ 25కు వాయిదా వేసింది. అనంతరం మీడియాతో మాట్లాడిన బాల్క సుమన్... క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ అక్రమ మార్గాల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకోవడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లకు కోట్ల రూపాయలు,




బ్లాంక్ చెక్కులు చూపించినా లొంగకపోవడంతోనే తమపై కక్షపూరితంగా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులకు, బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలకు ఒక చట్టం, అధికార పార్టీ నేతలకు మరొక చట్టం అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.

# లెక్క తేలింది...ఎస్ ఐ ఆర్

- **మొదటి పేజీ తరువాయి**

గుర్తించారు. రాష్ట్రంలోని మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లలో ఇది సుమారు 16.5 శాతం కావడం గమనార్హం. అయితే ఈ లెక్కలు ఇంకా ఫైనల్ కావని.. మిగిలిన 19 లక్షల ఫారాల పరిశీలన పూర్తి అయిన తర్వాత ఇందులో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశముందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.ప్రస్తుతం దాదాపు 19 లక్షల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా డిజిటైజేషన్‌కు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవి మొత్తం ఓటర్లలో సుమారు 5.6 శాతం కావడం గమనార్హం. ఈ ఫారాల డేటా నమోదు ప్రక్రియ ఆగస్ట్ 10వ తేదీ లోపు పూర్తికానుందని అధికారులు పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ ఓటర్ల వివరాలను పరిశీలించి వారు ఉంటుందో లేక తొలగింపు జాబితాలో చేర్చాలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. అందువల్ల తొలగింపు జాబితాలో ఉన్న వారి సంఖ్య ఇంకా పెరగవచ్చని లేదా తగ్గవచ్చని అధికారులు స్పష్టం చేశారు.ఇక ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి తొలగింపు కోసం గుర్తించిన ఓటర్లలో అత్యధికంగా.. గతంలో ఉన్న ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిపోయిన ఓటర్లే ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఇలా మారిన వారి సంఖ్య సుమారు 34.2 లక్షలు ఉంటుందని.. అంటే రాష్ట్ర మొత్తం ఓటర్లలో సుమారు 10.1 శాతమని తెలుస్తోంది. అదే సమయంలో 8.9 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు గుర్తించారు. మరో 6.3 లక్షల మంది వారు నమోదు చేసిన అడ్రస్‌లలో లేనివారు లేదా గుర్తించలేని వారిగా నమోదు చేశారు. మిగిలిన 6.2 లక్షల మంది డూప్లికేట్ ఓటర్లు లేదా ఇప్పటికే వేరే ప్రాంతంలో నమోదు అయినవారిగా గుర్తించారు.ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో సేకరించలేని ఎన్యుమరేషన్ ఫారాలు కూడా భారీ సంఖ్యలో ఉన్నాయని తెలుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మహానగర పరిధిలోని పట్టణ నియోజకవర్గాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తున్నట్లు ఒక రిపోర్ట్ వెల్లడించింది. అదే ప్రాంతంలో డిజిటైజేషన్ కోసం ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫారాల సంఖ్య కూడా ఎక్కువగా ఉందని చెబుతోంది. అయినప్పటికీ ఇప్పటివరకు మొత్తం ఓటర్లలో 4 వంతులకు పైగా డిజిటైజేషన్ పూర్తి కావడం ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా సాగుతోందని అర్థం అవుతోంది.అయితే ప్రస్తుతం ఉన్న గణాంకాలు తాత్కాలికం మాత్రమేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఆగస్ట్ 10వ తేదీ నాటికి మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి అవుతుందని.. ఆ తర్వాతే తుది జాబితా రెడీ అవుతుందని తెలిపారు. ఆ తర్వాత అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కొనసాగించేలా.. అనర్హులైన నమోదులను తొలగించేలా ఎన్నికల సంఘం తుది చర్యలు చేపట్టనుందని పేర్కొన్నారు.

# ఆందోళన వద్దు.. నేను మీతోనే ఉన్నా

- **మొదటి పేజీ తరువాయి**

సూచించారు. అందులోని చర్చలు, సమాచారాన్ని తెలుసుకుని తమ ప్రసంగాలను ప్రభావవంతంగా కొనసాగించాలని కోరారు. దేశాభివృద్ధి అనేది రాష్ట్రాల ప్రగతిపైనే ఆధారపడి ఉంటుందన్న ప్రధాని.. ప్రతీ ఎంపీ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆయా పురోగతి పనులకు సంబంధించి అవసరమైతే నేరుగా తన కార్యాలయాన్ని(పీఎంఓ) సంప్రదించవచ్చని ఆయన చెప్పారు. పేదలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలతో ఎంపీలు కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశానికి శివసేన నుంచి ఏడుగురు, ఎన్‌సీపీఐ తరఫున 20 మంది, ఎన్‌సీపీ(అజిత్ పవార్ వర్గం) నుంచి ఇద్దరు సహా మొత్తం సుమారు 45 మంది ఎంపీలు హాజరయ్యారు. ఇటీవల టీఎంసీని వీడి ఎన్‌డీఏలో చేరిన ఎంపీలు, అలాగే ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి బయటకు వచ్చి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన మాజీ శివసేన ఎంపీలకు ప్రధాని ప్రత్యేక భరోసానిచ్చారు. 'ఎన్‌డీఏ అనేది ఓ కుటుంబం. ఈ కూటమిలోని ప్రతి పార్టీకి చెందిన ఎంపీకి సమానమైన గౌరవం ఉంటుంది. నేను ఒక పార్టీకి మాత్రమే కాదు.. ప్రతి ఎంపీకి అండగా ఉంటాను. ఇందులో ఎలాంటి ఆందోళనా అవసరం లేదు' అని మోదీ చెప్పుకొచ్చారు. భేటీ అనంతరం ఒక్కో ఎంపీతో విడివిడిగా మాట్లాడిన మోదీ.. వారి వారి నియోజకవర్గాల పరిస్థితులు, అక్కడి ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. అంతకుముందు రోజు కూడా తన నివాసంలో బీజేపీకి చెందిన 37 మంది ఎంపీలతో విందు నిర్వహించారు మోదీ. పాలన, పార్లమెంటు వ్యవహారాలు, ప్రజా సేవలపై వారితో అభిప్రాయాలు పంచుకున్నారు. అలాగే ఢిల్లీలోని రాజకీయ ప్రచారాల ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని, ప్రతిపక్ష సభ్యులతోనూ సత్సంబంధాలు కొనసాగించాలని ఎంపీలకు మోదీ సూచించినట్టు తెలుస్తోంది.

# ఆ మూడు రోజులు ఉభయ సభలకు హాజరుకావాల్సిందే..

- **మొదటి పేజీ తరువాయి**

తప్పనిసరిగా సభలో సభ్యులు ఉండాలని, పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని అత్యంత ముఖ్యమైనదిగా పరిగణించాలని కోరారు. మరోవైపు, లోక్‌సభలోని కాంగ్రెస్ సభ్యులకూ పార్టీ ఇదే విధమైన విప్ జారీ చేసింది. ఆ మూడు రోజుల పాటు కాంగ్రెస్ ఎంపీలంతా తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొంది. అదేవిధంగా ఇండియా కూటమిలోని అన్ని మిత్రపక్షాలకు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆయా పార్టీల ఎంపీలందరూ హాజరుకావాలని కోరింది.కాగా, ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే, వచ్చే వారం జరగబోయే తాత్కాలిక ప్రభుత్వ కార్యకలాపాల జాబితాను పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. దాంట్లో ఆ రెండు బిల్లుల గురించి మంత్రి ఎక్కడా ప్రస్తావించలేదు.

# గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కమలం, హస్తం వ్యూహాలు

- **మొదటి పేజీ తరువాయి**

ఉంది. సామ రామ్మోహన్ రెడ్డి వంటి యువ నేతలు పోటీకి రెడీ అవుతున్నారు. మరోవైపు, ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్‌రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది.ఈ మొత్తం సమీకరణాల్లో బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్ఎస్ తరఫున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటముల్ని నిర్ణయించనుంది. రాబోయే మార్చి నాటికి ముగిసే ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలు కేవలం ఇద్దరు ఎమ్మెల్సీలను ఎన్నుకోవడమే కాకుండా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనపై పట్టభద్రుల తీర్పుగా, బీజేపీ అర్బన్ ఇమేజ్‌కు సవాలుగా, అలాగే బీఆర్ఎస్ పుంజుకునేందుకు లభించే అవకాశంగా మారనున్నాయి. ఓటర్ల నమోదు నాటికే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా అడుగులు వేసే పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అనుకోవచ్చు.

# ఎఫ్‌సీఆర్ఏ చట్ట సవరణపై యూఎస్ ప్రజాప్రతినిధి అభ్యంతరం..

**స్పందించిన భారత్**

**ఇంటర్నెట్ డెస్క్:** విదేశీ నిధుల నియంత్రణకు ఉద్దేశించిన ఎఫ్‌సీఆర్ఏ చట్టానికి భారత్ చేయనున్న సవరణలపై అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు రైలీ మూర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. చట్టాలు, వాటి సవరణలు తమ



అంతర్గత విషయాలని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అమెరికా సహా అనేక దేశాల్లో ఇలాంటి చట్టాలు ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ప్రజాస్వామిక పద్ధతుల్లో భారత్ చట్టాల రూపకల్పన చేస్తుందని చెప్పారు. దేశీయ చట్టాలకు వాటికంటూ ప్రత్యేక నేపథ్యం ఉంటుందని చెప్పారు. ఈ దృష్టికోణంలోనే చట్టాలను విశ్లేషించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతిపాదిత సవరణలపై రైలీ మూర్ ఇటీవల స్పందిస్తూ పలు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సవరణలు చట్ట రూపం దాలిస్తే యూఎస్-భారత్ ద్వైపాక్షిక బంధాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ సవరణలతో మతపరమైన చారిటీ సంస్థలను భారత్ నియంత్రించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ చట్టంతో క్రిస్టియన్ సంస్థలపైనే అధిక ప్రభావం పడేలా ఉందని అన్నారు. క్రిస్టియన్‌లను టార్గెట్ చేసుకున్నట్టు స్పష్టంగా కనిపిస్తోందని కూడా వ్యాఖ్యానించారు. అయితే, విదేశీ నిధులతో దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత, ప్రజాప్రయోజనాలు, ప్రజాస్వామిక సంస్థలపై ప్రతికూల ప్రభావం పడకుండా భారత్ ఎఫ్‌సీఆర్ఏ చట్టాన్ని గతంలో తీసుకొచ్చింది. ఇక విదేశీ నిధులతో నడిచే సంస్థల కార్యకలాపాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం, మెరుగైన నిర్వహణ కోసమే తాజా మార్పులను ప్రతిపాదిస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వవర్గాలు తెలిపాయి.

వార్తాతరంగాలు
శనివారం 08 ఆగస్టు 2026

## మార్కండేయ ఆలయంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం



**హుస్నాబాద్:**మార్కండేయ ఆలయంలో స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు. తరువాత జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైయారు.చేనేత వస్త్రాలు ప్రోత్సహిస్తామని ,చేనేత వస్త్రాలు ధరిస్తామని జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల మరణించిన చేనేత కార్మికుడు అల్వాల రాములు కుటుంబానికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల చెక్కు అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ , మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ కౌన్సిలర్ లు , మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట రమణ , చేనేత సహకార సంఘం రాష్ట్ర ,జిల్లా నాయకులు పాల్గోన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ఫలారం బండి కార్యక్రమం

**పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..**



ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లోని మెయిన్ రోడ్డు,ఆనంద్ నగర్, మరియు స్వరాజ్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఫలారం బండి కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు.అనంతరం భక్తులను పలకరించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఏదులాపురంలో మంత్రి పొంగులేటి మార్నింగ్ వాక్....




**ఖమ్మం:**శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22, 23వ వార్డులైన సాయిగణేష్ నగర్, ఇందిరమ్మ కాలనీల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్, ఏదులాపురం మునిసిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్ తదితరులు పాల్గోన్నారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులు, కాలనీల్లో ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకొని , పరిష్కారానికిమంత్రి భరోనిచ్చారు.కొన్ని చోట్ల తాగునీరు సమస్య ఉందని, కరెంట్ తీగల నుండి ప్రమాదం పొంచి ఉన్నాయని, వర్షపు నీటి ఇబ్బందులను ఎదుర్కుంటున్నామని కాలనీ వాసులు తెలియజేయగా సమస్యలను యుద్ధప్రాధిపతికన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు.వర్షపు నీరు నిలిచే లోతట్టు ప్రాంతాల్లో శాశ్వత డ్రైనేజీ నిర్మాణాలు, తుమ్మ చెట్ల తొలగింపు, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలో కొనసాగుతున్న పార్కుల అభివృద్ధి పనులను ఈ నెలాఖరుకల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశించారు.మంత్రి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని కాంక్షించి ఏదులాపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా రూ.100 కోట్ల నిధులు ఈ మంజూరు చేశారు. గ్రామ పంచాయతీల కలయికగా ఏర్పడిన ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని అన్నారు.

## ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి....


**: పార్టీ శ్రేణులకు ఎంపీ చామల పిలుపు**



**న్యూఢిల్లీ, ఆగస్టు** : సోషల్ మీడియాలో ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టలేరని బీఆర్ఎస్ నేతలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వరుస ఓటములపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆ పార్టీ నేతలకు సూచించారు. శుక్రవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై జరుగుతున్న ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ ప్రచారంపై ప్రతి కాంగ్రెస్ నేతకు బాధ్యత ఉందని అన్నారు. జిల్లా, మండల స్థాయిలో స్పోక్స్ పర్సన్లను నియమిస్తామని తెలిపారు. మండల అధ్యక్షులు వారానికి ఓ సారి ప్రెస్ మీట్ పెట్టాలని వారిని ఆదేశించారు. పోలవరం – బనకచర్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గడానికి సీఎం రేవంత్‌తోపాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషే కారణమని ఎంపీ చామల పేర్కొన్నారు. తెలంగాణకు 200 టీఎంసీల నీటి విషయంలో వాస్తవాలను ప్రజలకు చెప్పాలని బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, స్కిల్ డెవలప్‌మెంట్ పెంపుపై సీఎం రేవంత్ దృష్టిపెడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలోనే టీఎస్‌పీఎస్సీ, టెన్త్ పేపర్లు లీకు అయ్యాయని గుర్తు చేశారు. తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా ద్వారా గంటల్లోనే తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ పీసీసీ మీడియా, పబ్లిసిటీ సెల్ చైర్మన్‌గా తనను నియమించినందుకు ఏఐసీసీ అగ్రనేతలు, సీఎం రేవంత్ రెడ్డితోపాటు పీసీసీ ప్రెసిడెంట్‌కు ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో టీపీసీసీ మీడియా, పబ్లిసిటీ చైర్మన్ పదవి ఇచ్చినందుకు వారికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.

# బరి తెగించిన విద్యాసంస్థలు

**హైదరాబాద్, ఆగస్టు7:**ఇది మామూలు మోసం కాదు. వాళు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కదుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు.హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు.



అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8 కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ఠ జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్ఓసి లను కూడా స్క్రూట్ ని చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది. కాలేజీ గుర్తింపు రద్దు అవుతుంది. అందువల్లే కాలేజీ యాజమాన్యాలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డాయి. హైడ్రా రంగనాథ్ కు ఏకంగా టోపీ పెట్టిన ఈ కాలేజీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలేజీ యాజమాన్యాల మీద ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తున్నారు.

# తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు

**హైదరాబాద్, ఆగస్టు 7:** గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది.2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట.తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైనసమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. మీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది



చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది.తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

# హైదరాబాద్‌లో మరో భారీ బస్ డిపో..

**100 ఎకరాల్లో ప్లాన్ చేసిన ప్రభుత్వం.. కేంద్రమంత్రి గడ్కరీ ప్రకటన**

**హైదరాబాద్‌లో ట్రాఫిక్ ను తగ్గించేందుకు ప్రభుత్వ ప్రణాళిక**

**గాజులరామారంలో 100 ఎకరాల్లో భారీ బస్ టెర్మినల్ నిర్మాణం**

**విషయాన్ని లోక్‌సభలో ధ్రువీకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**

**హెచ్ఎంటీ స్థలం లీజు ప్రతిపాదన విఫలమవడంతో కొత్త నిర్ణయం**

**నగరంలోకి రాకుండా అంతర్రాష్ట్ర బస్సుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు**




హైదరాబాద్ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగర శివారులోని గాజులరామారంలో 100 ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక బస్ టెర్మినల్ నిర్మాణానికి భూమి కేటాయించినట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. ఈ బస్ టెర్మినల్ నిర్మాణం పూర్తయితే నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జగద్గిరిగుట్ట సమీపంలో బస్ డిపో నిర్మాణం కోసం టీజీఎస్‌ఆర్టీసీ గతంలో హెచ్ఎంటీకి చెందిన స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు కోరినట్లు తెలిపారు. అయితే, కేవలం 20 ఏళ్లకు మాత్రమే లీజుకు ఇవ్వగలమని, అదీ ఐదేళ్లకోసారి సమీక్షిస్తామని హెచ్ఎంటీ అధికారులు చెప్పారన్నారు. దీనికి అదనంగా ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని షరతు విధించడంతో ఈ ప్రతిపాదనను టీజీఎస్‌ఆర్టీసీ తిరస్కరించిందని గడ్కరీ వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో హెచ్ఎంటీ భూములకు సమీపంలోనే 100 ఎకరాల స్థలాన్ని టీజీఎస్‌ఆర్టీసీకి కేటాయించిందని గడ్కరీ స్పష్టం చేశారు. ప్రస్తుతం జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు రోజూ 404 ట్రిప్పులు నడుపుతున్నాయని, కొత్త డిపోతో ఈ ప్రాంతంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపాదిత గాజులరామారం డిపోను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దనున్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సుల కోసం ప్రత్యేకంగా ఇంటర్ స్టేట్ బస్ టెర్మినల్, సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్ ఏర్పాటు చేస్తారు. పర్యావరణ హితమైన రవాణాను ప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్‌ను కూడా నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులు నగరం నడిబొడ్డుకు రాకుండా ఇక్కడి నుంచే తమ సర్వీసులను నడుపుతాయి. తద్వారా ఎంజీబీఎస్, జేబీఎస్ వంటి బస్టాండ్లపై ఒత్తిడి తగ్గి, నగరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించగలదని ప్రభుత్వం భావిస్తోంది.

## నెక్లెస్ రోడ్లోని పీపుల్స్ ప్లాజాలో చేనేత ఎగ్జిబిషన్ను ప్రారంభించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్:**మంత్రి సీతక్క శుక్రవారం నాడు నెక్లెస్ రోడ్ లోని పీపుల్స్ ప్లాజా లో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతే వ్యవసాయం తర్వాత అధికంగా కష్టపడేది నేతన్నలే. వ్యవసాయం, చేనేత తెలంగాణ ప్రభుత్వానికి రెండు కండ్లు. నేతన్నలకు హృదయపూర్వక జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు. నరుడికి నాగరికత నేర్పింది నేతన్న.. నూలుపోగు నాగరికతకు చిహ్నం. చేనేత కేవలం వృత్తి కాదు.. మన సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు.ఇందిరమ్మ చీరల ఆర్డర్లతో వేలాది నేత కుటుంబాలకు నిరంతర ఉపాధి. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్ వస్త్రాన్ని చేనేత కార్మికుల నుంచే కొనుగోలు చేస్తున్నాం. చేనేత రంగం అభివృద్ధి, సంక్షేమానికి ఇప్పటికే రూ.1,300 కోట్ల నిధులు ఖర్చు చేశాం. వారం కనీసం రెండు రోజులైనా చేనేత వస్త్రాలు ధరించండి. నేను చేనేత చీరలే ధరిస్తానని అన్నారు.

## ఆ రోజు వైన్ షాపులు బంద్..



**హైదరాబాద్:** మందుబాబులకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ షాక్ ఇచ్చారు. బోనాల పండుగ సందర్భంగా ఆగస్టు 9న మద్యం దుకాణాలను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు, బార్లు మూసివేయాలని సీపీ రమేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు.కూకట్‌పల్లి, అల్లాపూర్, రాయదుర్గం, జీడిమెట్ల, మేడ్చల్, చందానగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయని సీపీ రమేశ్ పేర్కొన్నారు. రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లకూ ఈ ఆదేశాలు వర్తిస్తాయని ఆయన తెలిపారు. అయితే స్టార్ హోటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లకు మినహాయింపు ఉంటుందని వెల్లడించారు. ప్రజా శాంతి, భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బోనాల వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు సీపీ రమేశ్ పేర్కొన్నారు.

# గద్వాల చేనేత బ్రాండ్ ను కాపాడుకోవాలి...

**చేనేత కార్మికుల సంక్షేమానికి పథకాల వర్తింపు**

**చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు**

**బ్యాంకుల ద్వారా కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు కృషి**

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాలలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు.**



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 7 (స్కై న్యూస్):**పట్టు, కాటన్ సమ్మిళితం చేస్తూ గద్వాల చేనేత జరీ చీరలను నేస్తుంటారని, భౌగోళిక గుర్తింపును పొందిన ఈ బ్రాండ్ ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే సంఘాల ప్రతినిధులు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన వివిధ పథకాలను అర్హులైన కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా జియో టాగ్ నెంబర్లను ఇప్పించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలు కూడా చేనేత వృత్తిలో ఆర్థిక పురోగతి సాధించేలా గద్వాల చేనేత రంగాన్ని పటిష్టం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానన్నారు. వ్యవసాయం తర్వాత దేశంలో అత్యధిక జనాభా చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తోందని, స్వాతంత్ర ఉద్యమంలోనూ గాంధీజీ విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. గద్వాల సంస్థానాధీశులు వందేళ్ళ కిందటే ఇక్కడి కొంతమంది చేనేత కళాకారులను బెనారస్ పంపించి వృత్తిలో నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ప్రోత్సహించారన్నారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ నేతన్నకు భరోసా, చేయూత, త్రిఫ్ట్ ఫండ్, భీమా, తదితర పథకాలతో ప్రభుత్వం చేనేత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాలు బాధ్యతగా పనిచేసి ఇక్కడి కార్మికుల సంక్షేమానికి పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలానికి తగ్గట్టుగా చేనేత వస్త్రాలు నేయాలని, ఫలితంగా మార్కెటింగ్ అవకాశాలను విస్తృత పరుచుకోవచ్చన్నారు. ఇటీవల ప్రభుత్వం జిల్లాకు చెందిన చేనేత కార్మికుల రూ. 14.23 కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. ఇక్కడి మాస్టర్ వీవర్స్, సహకార సంఘాల ప్రతినిధులు చేనేత కార్మికుల పిల్లల చదువులకు, వైద్య అవసరాలకు సామాజిక బాధ్యతగా తమ వంతుగా తోడ్పాటును అందించాలని సూచించారు. గద్వాల చేనేత రంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భవిష్యత్తు తరాలు కూడా చేనేత వ్యాపారాలతో ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకొని ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యే, ఇతర అతిథులు ఇటీవల నూతనంగా ఎన్నికైన జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను, సీనియర్ చేనేత కార్మికులను సన్మానించారు. చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా రూ. 85 లక్షల విలువైన నేతన్న భద్రత చెక్కును కార్మికులకు అందజేశారు. అంతకుముందు గద్వాలలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు చేనేత దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా చేనేత జౌళి శాఖ ఏడి ఇందిర, పలువురు ప్రజాప్రతినిధులు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నేతలు, మాస్టర్ వీవర్స్, చేనేత కార్మిక సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగణన హ్యాండ్ బుక్ ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలి




**జోగులాంబ గద్వాల, ఆగస్టు 7 (స్కై న్యూస్):**జనగణన హ్యాండ్‌బుక్--2027ను ఖచ్చితమైన సమాచారంతో నిర్ణీత గడువులోగా రూపొందించాలని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ అధికారి భారతి హోళికేరి అన్నారు. శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ ఆధ్వర్యంలో జనగణన హ్యాండ్‌బుక్--2027పై జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ నిర్వహణ, కార్యాచరణ అధికారుల బాధ్యతలు, అమలు షెడ్యూల్‌పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలోని అన్ని జిల్లాలు, జీహెచ్ఎంసీలకు తొలి సరిగా జనగణన హ్యాండ్‌బుక్‌లు రూపొందిస్తున్నామని తెలిపారు. గ్రామ, పట్టణ స్థాయిలో సమగ్ర సమాచారాన్ని అందించే ఈ హ్యాండ్‌బుక్‌లు ప్రభుత్వ విధానాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలక ఆధారంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జనగణన హ్యాండ్‌బుక్ రెండు భాగాలుగా ఉంటుందని తెలిపారు. పార్ట్--ఏలో గ్రామాలు, పట్టణాల మౌలిక సదుపాయాల వివరాలు, పార్ట్--బిలో జనగణన--2027 అనంతరం జనాభా గణాంకాలు పొందుపరుస్తారని వివరించారు. రెవెన్యూ గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన వివరాలను 31 డిసెంబర్ 2025 నాటి సమాచారం ఆధారంగా నమోదు చేయాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ రాష్ట్ర స్థాయిలో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమాచార సేకరణ, జిల్లా ప్రొఫైల్, మోటిఫ్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితర చార్జ్ అధికారులు ఫీల్డ్ సిబ్బంది సేకరించిన సమాచారాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరించిన తర్వాతే సమర్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు విలేజ్ డైరెక్టరీ, పట్టణ ప్రాంతాలకు టౌన్ డైరెక్టరీ మాడ్యూళ్లను ఉపయోగించాలని సూచించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, రవాణా, బ్యాంకింగ్, పరిశ్రమలు తదితర శాఖల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామ, టౌన్ అధికారులు సంబంధిత శాఖలతో సమాచారాన్ని ధృవీకరించి, డీసీహెచ్‌బీ మొబైల్ యాప్/పోర్టల్‌లో తప్పులు లేకుండా డిజిటల్ విధానంలో నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ ఫంక్షనరీలు డేటా నమోదు అనంతరం సెక్షన్--9లో గ్రామాలు, పట్టణాల చారిత్రక, సాంస్కృతిక, పర్యాటక, ఆర్థిక విశిష్టతలు, ప్రముఖ ఆలయాలు, వారసత్వ కట్టడాలు, ఇతర ప్రత్యేకతలను నమోదు చేయాలని సూచించారు. ఆగస్టు 10 నుంచి 21 వరకు సమాచార సేకరణ, ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 8 వరకు డేటా ఎంట్రీ, క్రాస్ చెకింగ్, సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు డేటా వాలిడేషన్ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ప్రొఫైల్, మోటిఫ్‌ను సెప్టెంబర్ 8లోగా సమర్పించాలని ఆదేశించారు. అన్ని జిల్లాల అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా సమర్పించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్--2027 పనులను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లొ ఐడీఓసీ నుండి జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ, జనగణన హ్యాండ్‌బుక్--2027కు సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితంగా సేకరించి, నిర్ణీత గడువులోగా సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, సీపీఓ పాపయ్య, సంక్షేమ అధికారి సునంద, పరిశ్రమల శాఖ అధికారి రామ లింగేశ్వర్ గౌడ్, డీ.ఎం.హెచ్.ఓ సంధ్య కిరణ్మయి, ఉద్యాన శాఖ అధికారి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులుగా బాదం బద్రీనాథ్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్కై న్యూస్)** జిల్లాలో బీసీలను ఐక్యం చేసి జనాభా దామాషా ప్రకారం హక్కులను సాధించేందుకు బీసీ పొలిటికల్ జేఏసీ నిరంతరం పనిచేస్తుందని జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఇంద్రకల్ గ్రామానికి చెందిన బాదం బద్రీనాథ్ పట్టణ అధ్యక్షులుగా నియమించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం లభించి 78 సంవత్సరాలు గడిచిన రాజ్యాంగబద్ధంగా బీసీలకు దక్కవలసిన ఫలాలు అందడం లేదని అన్నారు. రాజకీయంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రంగంలో బీసీలు వెనుకబడి పోతున్నారని అన్నారు త్వరలో అన్ని కమిటీలను పూర్తి చేసి అన్ని రాజకీయ పార్టీలలోను బీసీలను ఏకం చేసేందుకు కృషి చేస్తామన్నారు అనంతరం పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన బాదం బద్రీనాథ్ మాట్లాడుతూ రంగాలలో ఉన్న అసమానతలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానన్నారు ఈ సమావేశంలో నాయకులు చిరంజీవి నాగార్జున నవీన్ అర్జున్ కృష్ణ నిరంజన్ మల్లేష్ కాశన్న శరత్ తదితరులు పాల్గొన్నారు

## స్వదేశీ స్ఫూర్తితో చేనేత రంగానికి అండగా నిలుద్దాం...

**చేనేత సంప్రదాయాన్ని కాపాడుకుందాం**

**జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాశీచందర్ రావు**



**హైద్రాబాద్ ఆగస్ట్ 7;**జాతీయ చేనేత దినోత్సవం **(National Handloom Day)** సందర్భంగా దేశంలోని, ముఖ్యంగా తెలంగాణలోని చేనేత కార్మికులకు, కళాకారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాశీచందర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మన దేశ చరిత్రలో స్వదేశీ ఉద్యమ స్ఫూర్తిని పునరుజ్జీవింపజేసే అత్యంత ప్రాముఖ్యమైన రోజు ఈ జాతీయ చేనేత దినోత్సవమని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో లక్షలాది మంది చేనేత కార్మికులు తమ అసమాన చేతి నైపుణ్యంతో అద్భుతమైన వస్త్రాలు, హ్యాండ్లూమ్ ఉత్పత్తులను తయారు చేస్తూ మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతున్నారని కొనియాడారు. తెలంగాణ నేల చేనేత కళకు నిలయమని, ఇక్కడి నారాయణపేట, కొత్తకోట, గద్వాల, పోచంపల్లి, సిరిసిల్ల వంటి ప్రాంతాలు చేనేతకు ప్రపంచప్రసిద్ధి చెందాయని శ్రీ రాశీచందర్ రావు గుర్తుచేశారు. ఈ ప్రాంతాల్లో తయారయ్యే వస్త్రాలు కేవలం దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో విశేష ఆదరణ, గుర్తింపు పొందుతుండటం మనందరికీ గర్వకారణమని అన్నారు. గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు పిలుపునిచ్చిన "ఎశీఝ్రీ టశీ శాశీఝ్రీ -- శాశీఝ్రశ్రీ శీ +శ్రీశీఝ్రీ" స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ మన భారతీయ చేనేత వస్త్రాలను ప్రపంచ స్థాయికి చేర్చేందుకు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, ధరించడం ద్వారా మన చేనేత కుటుంబాల ఉపాధికి కొండంత అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 8 నుండి జరిగే 48వ చాతుర్మాస్య మహోత్సవాలకు రాష్ట్ర చైర్ పర్సన్ సరితమ్మ కు ఆహ్వానించిన చింతరేవుల ఆలయ పురోహితులు...



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 7 స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామము నందు 18వ శతాబ్దంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము శ్రీ వ్యాసరాయలచే ప్రతిష్ఠించబడి శ్రీ శేషదాసుల వారిచే బహిర్గతమైన శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానము నందు శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ విద్యాధీశ తీర్థ శ్రీపాదుల వారు మరియు శ్రీశ్రీశ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు పలిమారు మఠం, ఉడిపి పీఠాధిపతుల 48వ చాతుర్మాస్య మహోత్సవములు ఈనెల 08 నుంచి సెప్టెంబర్ 25 వరకు జరిగే మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల సహకార కార్పొరేషన్ చైర్ పర్సన్ సరితమ్మ గారికి ఆలయ అర్చకులు ధరూర్ కిష్టచార్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు...ఈ కార్యక్రమంలో చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు కిష్టచార్యులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాల వెంకట్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, గోనుపాడ్ శ్రీనివాస్ గౌడ్, గుడ్డెందొడ్డి నర్సింహులు, రామకృష్ణ, రాములు తదితరులు ఉన్నారు

## ఆయిల్ బాల్స్ తో దోమల నివారణ



**తెల్కపల్లి 07 ఆగస్ట్ (స్కై న్యూస్):**వర్షాకాలం నేపథ్యంలో మురుగునీరు, వాననీరు నిలిచిన చోట దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని ఏఎన్ఎం కవిత, హెల్త్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి తెలిపారు. శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా తెల్కపల్లిలోని శివాలయం ఎదురుగా నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. నిలిచిన నీటిలో ఆయిల్ బాల్స్ విసరడం మూలంగా నీటి ఉపరితలంపై సన్ననిపొర ఏర్పడటం మూలంగా లార్వాలు, ప్యూపాలు గాలి పీల్చుకోకుండా ఊపురాడక చనిపోవడం మూలంగా దోమల వృద్ధి ఆగిపోతుందని, దోమలు గుడ్లు పెట్టడం కష్టమవుతుందని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా డ్రైడే కార్యక్రమంలో భాగంగా దీనిని నిర్వహించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పుష్ప, భారతమ్మలు పాల్గొన్నారు.

## తక్కువ నేటితో పండే పంట వేయాలి



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 7(స్కై న్యూస్):**ఎల్నినో ప్రభావము, వర్షాభావ పరిస్థితుల వలన రానున్న రోజులలో వర్షాలు తగ్గి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాలని ఇరిగేషన్ శాఖ యస్.ఇ. కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టు కు వరద రావడము వలన చెరువులు నింపుకోవడానికి మరియు త్రాగునీటి అవసరాలకు, కాల్వల ద్వారా నీటిని విడుదల చేయడం జరిగినదని, ఈ నీటి విడుదల వరద ప్రవాహము తగ్గిన తర్వాత నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి పరిస్తితులలో వాతావరణ శాఖ అంచనా ప్రకారం వర్షాలు తగ్గి వరద వచ్చే అవకాశం లేదు. కావున రైతులు నీటి విడుదల వ్యవసాయము కొరకు కాదని గుర్తించి కాల్వల ద్వారా పూర్తి పంటకాలానికి నీటి విడుదల ఉంటుందని భావించ వద్దని సూచించారు. కేవలం నీటి విడుదల పరిమిత సమయం మాత్రమేనని, వరద తగ్గిన వెంటనే నీటి విడుదల ఆపివేయబడునని గమనించవాల్సిందిగా అయన రైతులకు తెలిపారు.

## గ్రామ అభివృద్ధి-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం: జి విజయ్ భాస్కర్ రెడ్డి



**చిన్న చింతకుంట ఆగస్టు 7 (స్కై న్యూస్);** ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు చిన్న చింతకుంట మండల పరిధిలోని నెలికొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం నూతన కమిటీ ఎనకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షుడు గా రెండవసారి కృష్ణ కుమార్ రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది ఎస్ సి, సెల్ అధ్యక్షుడిగా మహేశ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సోదరుడు జి. భాస్కర్ రెడ్డి , సీసీకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె. వెంకటేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ఎస్ సి, సెల్ అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని పార్టీ బలోపేతం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, రానున్న కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

## ప్లాస్టిక్ సామాన్లు అమ్ముతూ చోరీలు.. ఇద్దరిలో ఒకరు అరెస్ట్:సీఐ టంగుటూరి శ్రీను




విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న సిఐ

**గద్వాల, ఆగస్టు7( స్కై న్యూస్)::-** గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిచేడు గ్రామంలో జరిగిన రెండు గృహ చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. మహారాష్ట్ర రాష్ట్రం ధారాశివ్ (ఉస్మానాబాద్) జిల్లాకు చెందిన రితిక్ షిండేను అరెస్ట్ చేయగా, మరో నిందితుడు గోయం పరారీలో ఉన్నాడు. ప్లాస్టిక్ సామాన్లు విక్రయించే పేరుతో గద్వాల పరిసర గ్రామాల్లో తిరుగుతూ ఇళ్లను రెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. బాధితులు కెంపు ఎల్ల బుజ్జమ్మ, ప్రేమల హైరోజమ్మల నుంచి చోరీ చేసిన రూ. 2.45 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, పాకెట్ కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన అనంతరం డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ సహాయంతో ఆధారాలు సేకరించి, సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ వివరాలను గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్, రూరల్ ఎస్సై శ్రీకాంత్ పత్రికా సమావేశంలో వెల్లడించారు.

## చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి....



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్కైన్యూస్)** ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో నెల 8న హైదరాబాదులో నిర్వహించే విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేసేందుకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎం ఎస్ ఎఫ్ మహబూబ్ నగర్ మరియు నల్గొండ ఉమ్మడి జిల్లా కు ఇన్చార్జ్ బుక్కపురం మహేష్ మాదిగ కోరారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో దశాబ్దాలుగా పోరాటం నిర్వహించి సాధించుకోవడం జరిగిందని వర్గీకరణ పలాలు జాతికి అందించేందుకు కృషి చేసేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగ సమస్యలపై సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసేందుకు మరియు నూతన కమిటీలు వేసేందుకు మహాసభ దోహదం చేస్తుందన్నారు త్వరలో జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వినోద్ కుమార్ ఉపాధ్యక్షులుగా గణేష్ ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్ సహాయ కార్యదర్శిగా నిఖిల్ మున్నాలను నియమించారు కార్యక్రమంలో జిల్లా కో ఇంచార్జ్ రమేష్ నాయకులు శ్రీశైలం నితీష్ తదితరులు పాల్గొన్నారు

## పారదర్శక పాలనకు నిదర్శనం ప్రజావాణి...

**అన్ని మండలాలలో ప్రతివారం ప్రజావాణి**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్కై న్యూస్):**రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మండల స్థాయిలో ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని బిఎల్ఎ కోఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు తెలిపారు శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యను పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల అనేక సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 4 ప్రకారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం నిర్వహిస్తారని ఎంపీడీవో నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండటం వల్ల నేరుగా ప్రజలు తమ సమస్యలను వివరించవచ్చని ప్రతి ఫిర్యాదును ప్రజావాణి పోర్ట్ లో నమోదు చేసి ఫిర్యాదుదారునికి రసీదు అందిస్తారని తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్య చేస్తే చర్యలు తీసుకునేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక ప్రత్యేక అధికారిని నియమించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు

## భక్తులకు అందుబాటులో శ్రీ వ్యాసరాయ కళ్యాణ మండపం




**జోగులాంబ గద్వాల, ఆగస్టు 7 (స్కై న్యూస్):**ప్రముఖ పుణ్యక్షేత్రం, నడిగడ్డ భక్తుల ఇలవేల్పు బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో నిర్మించిన కళ్యాణ మండపానికి మరమ్మత్తులు నిర్వహించి శ్రీ వ్యాసరాయ కళ్యాణ మండపముగా తీర్చిదిద్దినట్లు ఈవో పురందర కుమార్ తెలిపారు. ఈనెల 15 నుండి భక్తులకు అందుబాటులో ఉంచి నూతన వివాహాలు జరుపుకోవడానికి కళ్యాణ మండపం అందజేస్తామని ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే విజయ రాయ కళ్యాణమండపం కూడా భక్తులకు అందుబాటులో ఉందని ఈవో తెలిపారు.

## మాదిగల ఆత్మగౌరవం పరిరక్షనే మాదిగ మహా శక్తి లక్ష్యం

మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులు




**హైద్రాబాద్ ఆగస్ట్ 7 :**తుంగతుర్తి నియోజకవర్గంలో చోటుచేసుకున్న తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో, తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు శనివారం మాదిగ మహా శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ మాదిగ మహా శక్తి అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం జరిగే ప్రతి న్యాయమైన పోరాటంలో మాదిగ మహా శక్తి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## యాదయ్యపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

బుద్ధుల జంగయ్య



**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 7 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం లోని చిన్న ఉమ్మెంత్యాల గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్, జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బ్యాగరి యాదయ్యపై జరిగిన దాడిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడిలో గాయపడిన యాదయ్యకు పూర్తి వేతనంతో సెలవు మంజూరు చేయడంతో పాటు వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వం భరించాలని కోరారు. అనంతరం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సైకి వినతిపత్రం అందజేశారు.

# నారాయణపేట చేనేతకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ

**చేనేత సంప్రదాయాన్ని భావితరాలకుఅందించాలి.**

**యువత ఆధునిక మార్కెటింగ్,ఈ-కామర్స్ అవకాశాలనుసద్వినియోగం చేసుకోవాలి.**

**జాతీయ చేనేత దినోత్స వ వేడుకల్లో జిల్లాకలెక్టర్ పిలుపు**







**నారాయణపేట ఆగస్టు 7: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా అంటే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జీఐ ట్యాగ్ కలిగిన నారాయణపేట చేనేత చీర లేనని జిల్లా కలెక్టర్ ప్రియాం క అన్నారు. చేనేత వృత్తి జిల్లాకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని, ఈ గొప్ప సంప్రదాయాన్ని భావిత రాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించు కుని నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని చేనేత కార్మికులకు శు భా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాను బాధ్యతలు స్వీకరిం చిన అనంతరం నారాయ ణపేట, కోటకొండ, జాజా పూర్ తదితర ప్రాంతాల్లోని చేనేత కుటుంబాలను సంద ర్శించి వారి పనితీరును స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు. చేనేత కార్మికుల ప్రతిభ, నైపుణ్యం అభినం దనీయమని, వారు తయా రు చేసిన చీరలను తాను కూడా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.చేనేత రంగా నికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ అండగా ఉంటుం దని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం చేనేత రంగం పలు సవాళ్లనుఎదుర్కొంటున్నప్పటికీ, నారాయణపేట చేనేత ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో విశేష ఆదరణ ఉందన్నారు.ఇండోనేషియా, మలేషియా తదితర దేశా ల నుంచి ఆన్‌లైన్ ద్వారా నారాయణపేట చీరలకు ఆర్డర్లు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ అవకాశా లను మరింత విస్తరించేం దుకు మార్కెటింగ్, ఈ-కామర్స్ వేదికలను సమర్థవంతంగా వినియో గించుకోవాలనిసూచించారు.చేనేత కుటుంబాల యువతను గుర్తించి వెబ్ సైట్ నిర్వహణ, ఫోటోగ్రఫీ, సోషల్ మీడియా మార్కె టింగ్, డిజిటల్ విక్రయాలపై ప్రత్యేక శిక్షణ అందించేం దుకు చర్యలు చేపడుతు న్నట్లు తెలిపారు. ఇందు కోసం హైదరాబాద్, మధురై తదితర ప్రాంతాలకు శిక్షణ కోసం పంపించే ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడిం చారు.

**మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కె టింగ్‌కు ప్రాధాన్యం**

మహిళా సంఘాల ద్వారా ఉత్తమ చేనేత ఉత్పత్తు లను ఎంపిక చేసి ఆన్‌లైన్ విక్రయాలకు ప్రోత్సహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో చేనేత కార్మికులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుం టామని చెప్పారు.

**ఆధునిక చేనేత కేంద్రం త్వరలో ప్రారంభం**

నారాయణపేటలో ఏర్పా టు చేసిన ఆధునిక చేనేత కేంద్రంలో మగ్గాలు, కుట్టు యంత్రాలు, డైయింగ్ యూనిట్లు ఇప్పటికే సిద్ధం గా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రాన్ని త్వరలో ప్రారంభించి టెస్కో ఆధ్వర్యంలో నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. మహి ళా సంఘాల భాగస్వా మ్యంతో విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసి చేనేత ఉత్ప త్తులకు మరింత విస్తృత మార్కెట్ కల్పిస్తామని తెలిపారు.జీఐ ట్యాగ్‌తో నారాయణపేట చేనేతకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు లభించిందని పేర్కొంటూ, ఈ వారసత్వా న్ని భావితరాలకు అందిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. దేశ, విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా డిజిటల్ మార్కెటింగ్, ఈ-కామర్స్ ద్వారా విక్రయాలను విస్తరించాలని సూచిం చారు. చేనేత కుటుంబాల యువతకు ప్రత్యేక శిక్షణతో పాటు మహిళా సంఘాల భాగస్వామ్యంతో మార్కె టింగ్ వ్యవస్థను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన ప్రభు త్వ పాఠశాలల విద్యార్థి నులకు జిల్లా కలెక్టర్ బహు మతులు అందజేశారు. అలాగే పలువురు సీనియర్ చేనేత కార్మికులను శాలు వాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీ ఏ పీడీ వెంకట్ రాములు, మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేతా సత్య యాద వ్, వైస్ చైర్‌పర్సన్ మంజు ల, చేనేత జౌళి శాఖ సహా య సంచాలకులు ద్వారక్, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మహి ళా సంఘాల సభ్యులు, చేనేత కార్మికులు, యువత పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి ప్రభుత్వ మే బాధ్యత వహించాలి

**జిల్లా కేంద్రంలో ఆస్పత్రి లేక పోవడంతోనే విద్యా ర్థి మృతి**

**కుటుంబాన్ని ఆదుకో వాలి**

**బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ**



**నారాయణపేట ఆగస్టు 7 (స్కైన్యూస్):** నారాయణపేట మండల ఏక్లాస్పూర్ ప్రభుత్వ పాఠ శాలల్లో పాముకాటుకు మృతి చెందిన 3తరగతి చదువుతున్న రంజిత్ మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు.స్థానిక అప్పంపల్లి జిల్లా ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి లో సరైన చికిత్స అందక వైద్యుల నిర్లక్ష్యం వల్ల చనిపోవడం ఎంతో దిగ్భ్రాంతి కలిగించిం దన్నా రు.శు క్రవారం నారాయణ పేట జిల్లా బిజెపి అధ్య క్షుడు సత్య యాదవ్ ఏక్లాస్ పుర్ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, బీజేపీ జిల్లా నాయకు లు సాయి బన్న, మీడియా కన్వీనర్ కిరణ్ డగే ముఖ్య నాయకులతో కలిసి విద్యార్థి భౌతికకాయాన్ని నారాయణపేట లో ఉన్న పోస్టుమార్టం సెంటర్ లో సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.విద్యార్థి తండ్రిని కుటుంబ సభ్యుల ను పరామర్శించారు.జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుప త్రి లేకపోవడంతో సరైన సమయంలో చికిత్స అంద కపోవడం వల్లే విద్యార్థి మృతి చెందాడని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని డిమాండ్ చేశా రు.అప్పక్ పల్లిలో ఉన్న జిల్లా ఆస్పత్రిలోనూ విద్యా ర్థికి సకాలంలో చికిత్స అందించక పోవడంతో మృతి చెందాడని ఇది డాక్ట ర్ల నిర్లక్షమని అన్నారు. ప్రభు త్వ నిర్లక్ష్యంతో చని పోయిన ఆ విద్యార్థి కుటుం బానికి ప్రభుత్వం పదిలక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాం డ్ చేశారు. అలాగే నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకోసం వారి ఆరోగ్యంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తిరిగి ప్రారంభిం చకపోతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రపరిణామా లు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

# ఎక్లాస్‌పూర్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**విద్యార్థి మృతి అత్యం త దురదృష్టకరం**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**





**నారాయణపేట ఆగస్టు 7: (స్కై న్యూస్)** నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ ప్రభుత్వ మం డల పరిషత్ ప్రాథమికోన్న త పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక సందర్శించారు. ఈ నెల 6వ తేదీన ఆ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థి రంజిత్ పాముకాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందిన దురదృ ష్టకర ఘటన నేపథ్యంలో కలెక్టర్ పాఠశాలను సంద ర్శించి, విద్యార్థి పాముకా టుకు గురైన తరగతి గది, కిటికీలు, పాఠశాల పరిస రాలను ప్రత్యక్షంగా పరిశీ లించారు.ఈ సందర్భంగా విద్యార్థి మృతి పట్ల కలెక్టర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబా నికి ప్రభుత్వం అన్ని విధా లా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మన జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారికి ప్రభుత్వం అవసర మైన మౌలిక వసతులు, విద్యా సదుపాయాలను కల్పిస్తోందని తెలిపారు. అయినప్పటికీ ఎక్లాస్‌పూర్ పాఠశాలలో జరిగిన ఈ ఘటన అత్యంత బాధాక రమని విచారం వ్యక్తం చేశా రు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపడతామ ని స్పష్టం చేశారు. పాఠశా లను సమగ్రంగా పరిశీలిం చి, అవసరమైన మరమ్మ తులు, అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని ఇంజినీ రింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పాఠ శాల వెనుక భాగంలో ఉన్న పొదలు, చెట్లు, కొండ ప్రాంతాలను పూర్తిగా శుభ్ర పరిచి, విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు.బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రత్యేక ఆర్థిక సహా యం అందేలా ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు పంపించామని, అర్హత మేర కు త్వరితగతిన సహాయం అందించేలా చర్యలు తీసు కుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.అదేవిధంగా స్థాని క ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌తో సమన్వయం చేసుకొని పాఠశాలలో టాయిలెట్లు, బాత్ రూము లు, భద్రతా గోడలు, ఇతర మౌలిక వసతుల అభివృ ద్ధికి అవసరమైన పరిపా లనా అనుమతులను తక్ష ణమే మంజూరు చేసేలా చర్యలు చేపడతామని తెలిపారు.విద్యార్థుల భద్ర తే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కలె క్టర్, జిల్లాలోని అన్ని ప్రభు త్వ పాఠశాలలను సమ గ్రంగా సమీక్షించి, అవసర మైన చోట మరమ్మతులు, అభివృద్ధి పనులను వెంట నే చేపట్టి, ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుం టామని ఆమె వెల్లడించా రు.

# పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి..

**తలకు తీవ్ర గాయాలు మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు**



**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 7 (స్కై న్యూస్ ):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలంలోని ఉమ్మెంత్యాల గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిపై దాడి జరిగిన ఘటన కలకలం రేపింది. గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనానికి దారిగా అడ్డంగా నిలిపిన వాహనాన్ని కొద్దిగా పక్కకు తీయాలని కోరినందుకు ఈ దాడి జరిగినట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం, గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనం విధులు నిర్వహిస్తున్న సమయంలో దారికి అడ్డంగా నిలిపిన వాహనాన్ని సైడ్‌కు తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికుడు డ్రైవర్‌ను కోరాడు. దీంతో ఆగ్రహానికి గురైన వ్యక్తి కార్మికుడిపై దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ ఘటనలో కార్మికుడికి తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై గ్రామస్థులు, పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధులు నిర్వహిస్తున్న కార్మికుడిపై దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

# వైద్యం వికటించి 5 ఏళ్ల చిన్నారి మృతి సెటిల్మెంట్ చేసిన పిఎంపీల బృందం

**చిన్నారి మృతికి 1 లక్ష వెలగట్టిన పీఎంపీలు**

**సెటిల్మెంట్ చేసిన పిఎంపి ఆర్ఎంపీ లపై చర్యలు తీసుకోవాలి**

**డాక్టర్లుగా పిలిపించుకునే వీరిపై చర్యలు తీసుకోవాలి**

**అమాయక కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని లబ్ది పొందేది ఎవరు ?**

**చిన్నారి మరణం బాధ్యులపై చర్యలు తీసుకుంటారా?**






**సుజాతనగర్ ఆగస్టు 7 (స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం మాలబంజరలో వైద్యం వికటించి ఐదేళ్ల చిన్నారి పనిత సహస్ర మృతి చెందిన సంఘటన పలువురిని కంటతాడబెట్టించింది. అత్యధిక మోతాదు సూది మందులు వేయడంతో చిన్నారి మృతి చెందిన సంగతి అందరికీ తెలిసిందే. పిఎంపీలు ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసి ఉన్నది మరి ఆర్ఎంపీలు పీఎంపీలుగా డాక్టర్ల మని చెప్పుకుంటూ భాజాతగా ఒక హాస్పటల్ ని నిర్మించి వచ్చిరాని వైద్యం చేస్తూ ఇలా కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారు పోలీస్ కేసులు కాకుండా చిన్నారి సహజ మరణమే అని అమాయక తల్లిదండ్రులతో చెప్పించి చిన్నారి మరణానికి లక్ష రూపాయలు వెలగట్టిన సంఘటన తెలిసి పలువురు ఆగ్రహిస్తున్నారు . అసలు ప్రథమ చికిత్స మాత్రమే చేయవలసి ఉన్న ఆర్ఎంపీలు పీఎంపీలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హాస్పటల్ ఓపెన్ చేసి బెడ్లు సైతం ఏర్పాటు చేసి హెవీడోస్ ఇంజక్షన్లు సెలూన్ బాటిల్ పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకున్న పాపాన లేరు అసలు ఆర్ఎంపి పి.ఎం.పి ఎటువంటి వైద్యాన్ని అందించాలో వారి పరిధిలో ఎంతవరకు ఉంటాయో వారికి వివరించాల్సిన అవసరం వైద్య అధికారులకు ఉన్నది. ఆర్ఎంపీలు పీఎంపీలు తో మీటింగు ఏర్పాటు చేసి వారు ఎటువంటి ప్రథమ చికిత్సలు చేయాలో తెలియజేయాలి ప్రథమ చికిత్స కాకుండా ఎంబిబిఎస్ లేవల్లో వైద్యం చేస్తే ఎటువంటి కఠిన చర్యలు తీసుకుంటారు జిల్లా అధికారులు ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఇలా ప్రాణాలను తీస్తుంటే అధికారులు నిద్రపోతున్నారా వారిపై కేసులు పెట్టించాలి లక్ష రూపాయలతో చేతులు దులుపుకొని మరల అమాయకులని మోసం చేయాలని చూసే ఆర్ఎంపీ పీఎంపీలను అసలు రోడ్డు మీద షాపులు పెట్టుకోవచ్చా వీరి కనుసన్నల్లోనే మెడికల్ షాపులు కూడా ఏర్పాటు అవుతుంటాయి .వీటన్నిటికీ అనుమతులు ఉంటాయా లేదా తూతూ మంత్రంగానే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారా కచ్చితంగా చిన్నారి మరణానికి కారకులైన పిఎంపి రమేష్ పై కేసు కాకుండా సెటిల్మెంట్ చేసిన తోటి ఆర్ఎంపీలు పీఎంపీల పై కేసు నమోదు చేసి అతని పి.ఎం.పి ప్రాక్టీస్ ని లైసెన్స్ ఉంటే రద్దుచేసి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

# సేవకు లయన్స్ క్లబ్ వేదిక

**127 మందికి పరీక్షలు, 54 మందికి శస్త్రచికిత్సకు ఎంపిక**



**జగిత్యాల జిల్లా,రాయికల్, ఆగష్టు07(వార్త తరంగాలు ): –** సమాజ సేవకు లయన్స్ క్లబ్ ఒక గొప్ప వేదిక అని రాయికల్ మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీంధర్ అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శు క్రవారం కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మొత్తం 127 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 54 మందిని శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత రవాణా సౌకర్యంతో తరలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కట్కం రవీంధర్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఇప్పటివరకు సుమారు 3,549 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేయించడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, టెక్నీషియన్ ప్రభాకర్, కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, సభ్యులు బత్తిని భూమయ్య, మ్యాకల రమేష్, మచ్చ శేఖర్, కొమ్ముల ఆదిరెడ్డి, దాసరి గంగాధర్, కట్ల నర్సయ్య, కుర్మ సుదర్శన్ రెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డి, గంట్యాల ప్రవీణ్, మండలోజు శ్రీనివాస్, ఏలిగేటి అనిల్, వాసం రాజేందర్, పులి రమేష్, అశోక్, సత్యనారాయణ, గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోటకొండ పాఠశాలలో యువకులు శ్రమదానం



**నారాయణపేట ఆగస్టు 7: (స్కైన్యూస్)** నారాయణపేట మండలం ఏక్లాస్పూర్ గ్రామంలో మూడో తరగతి చదువుతు న్న పిట్ల రంజిత్ కుమార్ పాముకాటుతో మృతి చెందడంతో అప్రమత్తమైన కోటకొండ యువకులు శుక్ర వారం పి ఎం శ్రీ జిల్లా పరిష త్ పాఠశాల ఆవరణలో శ్రమదానంచేశారు. వర్షాకాలం క్రిమి కీటకాలు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పాఠశాల,ఇంటి పరిసరాలలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఉపాధ్యాలు పాఠశాల ఆవ రణంలో శుభ్రంగా ఉంచుకో వాలని కోటకొండ గ్రామం లోని యువకులు పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల సందర్శించి పాఠ శాల ఆవరణలో శ్రమదానం లో పాల్గొని అక్కడ గుంపు గా ఉన్నా పిచ్చి మొక్కలు, కంప చెట్లు, తొలగించండం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సునీ త, పి ఇ టి రమణ,గ్రామ యువకులు కావాలి వెంక టేష్, ఎడ్ల కుర్మయ్య, ఎరు కలి బాలస్వామి, దత్తు, పాఠశాల సిబ్బంది పెంట మ్మ .బాబు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై చైతన్యం కల్పించాలి

**కేసుల దర్యాప్తుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**





**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్కైన్యూస్)** జిల్లాలో పోలీసు అధికారులు సిబ్బంది రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రజలలో అవగాహన పెంచుతూ వారిని చైతన్యం చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నెలసరి నేర సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు న్యాయం చేసి నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగవంతంగా విధులు నిర్వహించాలని తప్పిపోయిన కేతులను మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిశీలనను వెంటనే చేపట్టి దర్యాప్తును వేగవంతంగా వివరించారు. సైబర్ నేరాలను నిరోధిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం చేపడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రజలకు సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ సమావేశంలో బుర్రి శ్రీనివాస్ మరియు శ్రీనివాస్ సిఐలు అశోక్ రెడ్డి శంకర్ నాగరాజు భీమ్ కుమార్ మహేష్ రఘువీరారెడ్డి చంద్రయ్య తోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించండి

**డీసీసీ అధ్యక్షుడికి జిల్లా ప్రధాన కార్యదర్శి:మహమ్మద్ సలీం వినతి**



**నారాయణపేట ఆగస్టు 7:( స్కైన్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనున్న నారాయణపేట పి ఏ సి ఎస్అధ్యక్ష పదవికి తన పేరును కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని కోరుతూ శుక్రవా రం జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో డీసీసీ అధ్యక్షులు కె.ప్రశాంత్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ సలీం మాట్లాడుతూ,గత పదేళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్నానని తెలి పారు. పార్టీ కష్టకాలమైన 2017 నుంచి 2023 వరకు ప్రతిపక్షంలో ఉన్న సమ యంలో నారాయణపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలు, ఆందో ళనలు,సభ్యత్వనమోదు,ప్రజా సమస్యలపై పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నానని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన మాజీ మండల,పట్టణ అధ్యక్షులు సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పిస్తామని ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ లు ప్రకటించారని గుర్తు చేశారు. పార్టీ అభి వృద్ధి కోసం నిరంతరం శ్రమి స్తున్ననని,పార్టీకి అందించి న తన సేవలు,విధేయతను పరిగణనలోకి తీసుకుని నారాయణపేట పి ఏ సి ఎస్ అధ్యక్ష పదవికి తన పేరును పార్టీ అధిష్టానానికి సిఫార్సు చేయాలని డీసీసీ అధ్యక్షుడిని కోరినట్లు సలీం తెలిపారు.

## ఫీజుల బకాయిల విడుదలకు బీజేవైఎం ఆందోళన



**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 7 (స్కై న్యూస్):** బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్ పిలుపు మేరకు చేవెళ్లలోని వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ యువ మోర్చా పోరాటం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్, అల్లాడ అభిషేక్ రెడ్డి, వడ్డే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ లో అన్నీ ఉన్నట్టు హడావుడి

**అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు**

**అధికారుల ఆదేశాలు లెక్కచేయని వెంచర్ నిర్వాహకులు**

**గిరిజన చట్టాలను కాలరాస్తూ హైవే పక్కనే వెంచర్లు**

**అధికారుల కనుసన్నల్లోనే వెంచర్లు వేస్తున్నారా ?**





**చంద్రుగొండ ఆగస్ట్ 7(స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రుగొండ పంచాయతీ పరిధిలో చంద్రుగొండ నుండి కొత్తగూడెం వెళ్లే నేషనల్ హైవే రోడ్డుని ఆనుకొని పెట్రోల్ బంక్ ప్రక్కన గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ మూసివేసిన అక్రమ వెంచర్ల లో హడావుడి మొదలుపెట్టిన నిర్వాహకులు. . ఏప్రిల్ నెలలో అక్రమ వెంచర్ల వ్యవహారంపై వార్తా తరంగాల్లో కథనం ప్రచురించడం జరిగింది వెంటనే స్పందించిన అధికారులు వెంచర్ హద్దులు సైతం తీసివేసినారు. ఏమి జరిగిందో ఏమో నాలుగు నెలల్లోనే అంతా మామూలు అయినట్టు చంద్రుగొండ మండలంలో మరల ఊపందుకున్న వెంచర్లు. అధికారులకు తెలిసి ఈ అక్రమ వెంచర్లు వేస్తున్నారా అనే సందేహంతో ప్రజలు సందేహ పడుతున్నారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు వేయడానికి ఎటువంటి అనుమతులు ఉండవు అయినప్పటికీ వందల ట్రిప్పుల మట్టి వెంచర్లలో పోసి రోడ్లు తయారుచేసి ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ఏ ఒక్క అధికారికీ కూడా కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. హైవే రోడ్డు పక్కనే గిరిజన చట్టాలను తుంగల తొక్కుతూ అక్రమ వెంచర్లు వేసి ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నా అధికారులకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండడం అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొంటే కొనేవారికి తప్పవు ఇబ్బందులు. ప్లాట్ కొన్నాక ఇల్లు కట్టుకుందామశీటే అనుమతులు ఉండవు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం అన్ని అనుమతులు ఉన్నాయంటూ మాయమాటలు చెప్పి ప్లాట్లను అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఒకసారి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నా అంతే సంగతులు డబ్బు తిరిగి రాదు ఫ్లాట్ కూడా తిరిగి రాదు. అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు మోసపోకుండా ప్రజలను కాపాడాల్సిన అధికారులు మాకు ఏమీ తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనవద్దని కొంటె ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతాయో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఎంతో కష్టపడి పైసా పైసాక్నరీడ పెట్టుకుని ఫ్లాట్ కొనుక్కొని ఇల్లు కట్టుకుందాం అనుకున్న వారి ఆనందం కాస్త బూడిదల పోసిన పన్నీరుగా మిగిలిపోతుంది. కావున అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్లలో ఫ్లాట్లు కొనవద్దని వెంచర్లలో బోర్డులు ఏర్పాటుచేసి అమాయక ప్రజలు మోసపోకుండా పేపర్ ద్వారా ప్రకటన ఇవ్వాలని కోరుతున్న ప్రజలు.

# భూభారతి సిస్టంపై పూర్తి అవగాహనతో ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలి..

**అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి..**




**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 7 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి సిస్టమ్‌పై రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా టెక్నికల్ మేనేజర్ రఘు భూభారతి సిస్టమ్‌పై సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా శిక్షణను పరిశీలించిన అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి సిస్టమ్ ద్వారా భూ రికార్డుల నిర్వహణ మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి జూనియర్ అసిస్టెంట్ భూభారతి సిస్టమ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. శిక్షణలో వివరించిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా నేర్చుకుని, రోజువారీ విధుల్లో సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. భూ సంబంధిత దరఖాస్తుల స్వీకరణ, రికార్డుల నమోదు, ధృవీకరణ తదితర ప్రక్రియల్లో ఖచ్చితత్వాన్ని పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా టెక్నికల్ మేనేజర్ రఘు భూభారతి సిస్టమ్‌లోని వివిధ మాడ్యూల్స్, విధానాలు, సాంకేతిక అంశాలపై జూనియర్ అసిస్టెంట్లకు సమగ్ర శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ భూభారతి సిస్టమ్‌పై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలనా అధికారి (ఏఓ) సునీల్, జిల్లా టెక్నికల్ మేనేజర్ రఘు, సంబంధిత శాఖల అధికారులు, రెవెన్యూ శాఖ జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు



# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి...




**బిజినేపల్లి ఆగస్టు 7( స్కై న్యూస్)** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం వేగవంతంగా సమస్యలు పరిష్కరించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ మరియు డిటిఎఫ్ మరియు టీపీటీఈ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం శ్రీధర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యల పరిష్కారం పట్ల జాప్యం చేయకుండా విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన అనేక డిమాండ్లను వివిధ పోరాటాల రూపంలో ప్రభుత్వానికి తెలిపిన పట్టించుకోకపోవడం దారుణమని వెంటనే పిఆర్సి ప్రకటించి ఆరు డిఏలను మంజూరు చేయాలని కోరారు. సి పీ ఎస్ ను రద్దుచేసి ఓపీఎస్ను పునరుద్ధరించాలని పెరుగుతున్న ధరల కనుగుణంగా తమ సమస్యలు పరిష్కరించాలన్నారు ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు కృష్ణయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు

# రాజేంద్రనగర్‌లో ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**భద్రతా ఏర్పాట్లు, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష**



**రంగారెడ్డి జిల్లా , ఆగస్టు 7 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ శుక్రవారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ పర్యటనలో ఎన్నికల సామగ్రి భద్రత, గోడౌన్ నిర్వహణ, సీలింగ్ విధానం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా ఈవీఎం గోడౌన్‌కు ఏర్పాటు చేసిన సీళ్లను పరిశీలించిన కలెక్టర్, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ (ఎవూాూ) యంత్రాలతో పాటు ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సామగ్రి అత్యంత సున్నితమైనదని, వాటి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఓటరు నమోదు, దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహశీల్దార్, ఈవీఎం వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, ఎన్నికల విభాగం అధికారులు రవీంద్ర గుప్తా, పోలీసు అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి వెస్సో రూ.48 వేల సాయం




**హైద్రాబాద్ ఆగస్ట్ 7 ;**పుట్టుక తోనే వినికిడి, మూగ సమస్యలతో బాధ పడుతున్న చిన్నారి వైద్యానికి వెస్సో రూ.48 వేల సాయం చేసి దాతృత్వాన్ని చాటుకుంది.నంద్యాలకు చెందిన గండ్లూరు బాబు ఆచారి (36) ఒక ప్రైవేట్ సంస్థ లో ఉద్యోగికి ఒక కుమారుడు హేమ స్వరూప్ ఆచారి, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరూ పుట్టుక తోనే వినికిడి, మూగ సమస్యలతో బాధ పడుతున్నారు. కుమారుడు పూర్తిగా పుట్టి చెవిటి, మూగ. అతనికి వినికిడి లేదు, మాట్లాడ లేడు. కుమార్తె వినగలిగినా మాట్లాడలేని పరిస్థితిలో ఉంది.వైద్యుల పరీక్షల అనంతరం, కుమారుడి కి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేస్తే వినికిడి వచ్చి, తద్వారా మాట్లాడే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. రెండు చెవులకు శస్త్రచికిత్స చేయడానికి సుమారు 28 లక్షలు ఖర్చవుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఒక చెవికి మాత్రమే ఇంప్లాంట్ చేయించాలని నిర్ణయించగా, దానికి సుమారు ?12 లక్షలు అవసరం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు సుమారు 5.30 లక్షలు మాత్రమే సమకూరాయి. ఇంకా అవసరమైన మొత్తం సమకూరక పోవడం తో మిగిలిన మొత్తం కొరకు కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వెస్సో ట్రస్ట్ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం అందించమని కోరారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో హేమ స్వరూప్ తల్లి గాయత్రి కి 48000 అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ ఒక చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఆర్థిక సహాయం అందించిన గౌరవ దాతలకు పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# ఆత్మగౌరవానికి ప్రతిరూపం బీపీ మండల్

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్**



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్కై న్యూస్)** సామాజిక న్యాయం కోసం బి0దేశ్వరి ప్రసాద్ మండల్ ఎంతో త్యాగం చేశారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ అన్నారు ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాంతం కుల నిర్మూలన సామాజిక సమానత్వం కోసం పోరాడారని కొనియాడారు. 1980 లోనే ఓబీసీలు 52 శాతం ఉన్నారని వారికి ఉద్యోగాలు ఉన్నత విద్యలో 27% రిజర్వేషన్ ఇవ్వాలని సిఫారసు చేశారని వివరించారు. ఆయన పోరాటాలకు ఫలితంగానే ప్రధానిగా వీపీ సింగ్ ఉన్న సమయంలో ఓబీసీలకు విద్యా ఉద్యోగాలలో 27% అమలు చేశారని వివరించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కుంభం మల్లేష్ గౌడ్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ రేణుక ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, తిరుపతయ్య యువసేన అధ్యక్షులు లక్ష్మయ్య రైతు విభాగం అధ్యక్షులు నిరంజన్ యాదవ్ మౌలానా నాయకులు లలిత రాజు, శ్రీనివాసులు ప్రవీణ్ చైతన్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రాలో విలీనం చేసిన ఐదు పంచాయతీలను తెలంగాణకు అప్పగించాలి

**శ్రీ రాముడు ఇక్కడ భూములు అక్కడ- పోలవరంతో భద్రాద్రి కి పెనుముప్పు**

**సీతారామ సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు సాగునీళ్ళు ఇవ్వాలి**

**ఇసుక లారీల వల్ల దెబ్బ తిన్న రోడ్డును బాగు చేయాలి :స్.కే. సాబీర్ పాషా**








**భద్రాచలం ఆగస్ట్ 7( స్కై న్యూస్):** రాష్ట్ర విభజన సమయంలో అశాస్త్రీయంగా ఆంధ్రాలో కలిపిన 5 గ్రామపంచాయ తీలను తెలంగాణ తిరిగి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రెండవ రోజు యాత్ర శుక్రవారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక లో ప్రారంభమై భద్రాచలం మీదుగా దుమ్ముగూడెం చర్ల మండలాలను కలుపుకొని చర్ల మండల పరిధిలోని తిప్పాపురం గ్రామంలో ముగిసింది. ఈ ప్రజా చైతన్య యాత్రకు భద్రాచలం దుమ్ముగూడెం చర్ల మండలాలలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా నాయకులకు పూలమాలలు వేసి హారతులు పట్టి ఆహ్వానం పలికారు. భద్రాచలం పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు తూర్పాక గ్రామంలో జయరామరెడ్డి స్మారక స్థూపానికి నరసాపురం గ్రామంలో రావులపల్లి నాగభూషణం స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రజెండాలతో దారి పొడవున సాగిన మోటార్ సైకిల్ ర్యాలీలు పాదయాత్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారి పొడవునా అరుణ ప్రతాకాలను నాయకులు ఎగరవేశారు. ప్రజానాట్యమండలి ఆటపాట ఉత్సాహాన్ని కలిగించింది.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ భాష మాట్లాడుతూ ప్రజల హక్కులు, అస్తిత్వం, గిరిజనుల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పాషా స్పష్టం చేశారు. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, దేవస్థానానికి చెందిన భూములు, ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం చారిత్రకంగా, పరిపాలనా పరంగా, ఆధ్యాత్మికంగా సమంజసం కాదన్నారు.రాముడు ఇక్కడ భూములు అక్కడ అనే విరుద్ధ పరిస్థితికి కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ముగింపు పలకాలని కోరారు. సీతారామ, సీతమ్మదార ప్రాజెక్టులను ద్వారా జిల్లాకు సమృద్ధిగా సాగునీరు అందించి అ తర్వాత తరలించుకు పోవాలని చెప్పారు.అలాగే ఎన్నో ఏళ్ళుగా నిరీక్షణలో ఉన్న ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. పోలవరం ప్రాజెక్టు భద్రాద్రి జిల్లా మనుగడకే పెను సవాలుగా మారిందని పాషా ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాక్‌వాటర్ ప్రభావంతో గిరిజన గ్రామాలు, వ్యవసాయ భూములు, అడవులు, జీవనాధారాలు ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొన్నారు. భద్రాద్రి ప్రజల ఆస్తులు, ప్రాణాలు, హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రతి వర్షాకాలంలో గోదావరి వరదలు భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలకు శాపంగా మారుతున్నాయని, అయినప్పటికీ శాశ్వత పరిష్కారంపై పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. గోదావరి వరద ముంపు నుంచి ప్రజలను రక్షించేందుకు నదీ తీరంలో శాస్త్రీయ ప్రమాణాలతో బలమైన కరకట్టలు నిర్మించి శాశ్వత వరద నియంత్రణ ప్రణాళికను అమలు చేయాలని డిమాండ్ చేశారు.భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఖాళీల భర్తీపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని స్పెషాలిటీల్లో వైద్యులను వెంటనే నియమించి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజన రైతులకు పోడు భూములపై పెండింగ్ హక్కు పట్టాలు వెంటనే ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కారణంగా వాజేడు నుండి భద్రాచలం వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారైందని కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ ఏజెన్సీ రహదారులను సర్వనాశనం చేస్తున్నారని వెంటనే రహదారికి మరమ్మత్తులు చేయించి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, సహజ వనరులు, రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంటూ, ఏజెన్సీ ప్రాంత పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని పాషా స్పష్టం చేశారు. ముప్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభమైన రెండవ రోజు చైతన్య యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కే ఫహిం, ఎస్వీఎస్ నాయుడు పేరాల శ్రీనివాస్, మారేడి శివాజీ కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, రత్నకుమారి, నూపా పోతయ్య నూపా తిరుపతిరావు పాల్వంచ రామారావు సాధన పల్లి సతీష్ కంభం మెట్టు శ్రీనివాస్ వామన రావు కోడి రెక్కల రాజారావు కోటి ముత్యాలరావు తాటిపూడి రమేష్, అమరవాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు

# సమన్వయంతో పనిచేయాలి

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**షాద్‌నగర్, ఆగస్టు 7 (స్కై న్యూస్):** ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల అభివృద్ధి, మురుగునీటి పారుదల, ఇతర మౌలిక సదుపాయాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి శాఖ సమర్థవంతంగా పనిచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు తమ వార్డుల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమావేశం దృష్టికి తీసుకురాగా, వాటిపై చర్చించి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అవసరమైతే దీనికి ప్రత్యేక పత్రికా హెడ్డింగ్, సబ్‌హెడ్డింగ్, హైలైట్ పాయింట్లు కూడా సిద్ధం చేస్తాను.


## వరి సాగుపై పూర్తిగా

# ఆధారపడొద్దు..

**ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో సాగు చేయాలి..**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా , ఆగస్టు 7 (స్కై న్యూస్):** ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటలు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు. ప్రస్తుత వాతావరణ అంచనాలు, నీటి లభ్యత, జలాశయాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని కోరారు. అధిక నీటి అవసరం ఉండే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు. అలాగే కూరగాయల సాగుకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు పంటల ఎంపిక, సాగు విధానాలపై సాంకేతిక సూచనలు అందించి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని సూచించారు.అనిశ్చిత వర్షపాతం నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. వాతావరణ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ సాగు నిర్ణయాలు తీసుకోవాలని రైతులకు సూచించారు. సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు.

## జైలు బరో కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి

**ఏ ఐ యూ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి బి. రాము**




**నారాయణపేట ఆగస్టు 7:( స్కై న్యూస్)** అమెరికాతో భారత్ కుదు ర్చుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాల నీ, ఇది భారతప్రజానీకానికి వ్యతిరేకమని ఈ ఒప్పందా న్ని వెంటనే రద్దు చేసుకోవా లని ఏఐయుకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బి రాము, సీపీ ఎం జిల్లా కార్యదర్శి వెంక ట్రామి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రద్దు డిమాండ్ చేస్తూ ఈనెల 10న దేశవ్యాప్తంగా జరిగే నిరసనలు, జైలు బరో కార్యక్రమంలో అశేష కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమ గోడపత్రికను స్థానిక అంబేద్కర్ భవన్లో ఆవిష్కరించారుఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ మోడీ అధికారం లోకి వచ్చిన తరువాత సామ్రా జ్య వాద అమెరికా ముందు సాగిలాపడి వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటు న్నారన్నారు.ఇలాంటి ఒప్పందాలు, కార్మిక వ్యతి రేక చట్టాలను వెతిరేకస్తూ ఈ నెల పదిన జరిగే జైలు బరో కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో , మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కె. కాశినాథ్, ఏ ఐ యూ కె ఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శి లు భగవంతు, యాదగిరి, వ్యవసాయ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిల య్య గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బల్ రాం, టీ యూ సి ఐ జిల్లా కార్య దర్శి బోయిన్ పల్లి రాము, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు






**హైదరాబాద్, ఆగస్టు 7(స్పైన్యూస్ ):**తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బోనాల మహోత్సవాన్ని టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ కార్యాలయాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రింది శాఖలలో బోనాల వేడుకలు నిర్వహించబడ్డాయి.సమాచార ఌ పౌర సంబంధాల శాఖ, మసాబ్ ట్యాంక్ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, లక్డీకాపూల్ టెక్నికల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్ ఌ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ (విద్యాభవన్), నాంపల్లి ఈ కార్యక్రమానికి టీ.ఎన్.జి.ఓస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మరం జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ హైదరాబాద్ సిటీ బ్రాంచ్ అధ్యక్షులు కాటుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన సెంట్రల్ యూనియన్ నాయకులకు, యూనిట్ అధ్యక్షులకు, సిటీ కార్యవర్గ సభ్యులకు మరియు ఉద్యోగులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ బోనాల వేడుకలలో వివిధ శాఖల యూనిట్ అధ్యక్షులు దీపక్ కుమార్ అధ్యక్షులు, హయ్యర్ ఎడ్యుకేషన్ శాఖ శ్రావణ్ కుమార్ -- అధ్యక్షులు, టెక్నికల్ ఎడ్యుకేషన్ శాఖ కృష్ణస్వామి, అధ్యక్షులు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ శాఖ జితేందర్ -- అధ్యక్షులు, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ, స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ అదేవిధంగా హైదరాబాద్ సిటీ బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు నాగరాజ్ వెంకటేష్, మహేష్ గౌడ్, శ్రీ ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి స్వస్తిక, లక్ష్మీనరసింహస్వామి, విజయ్, అనిల్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేయడంలో విశేషంగా కృషి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, యూనియన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో టీ.ఎన్.జి.ఓస్ యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు.

# మణుగూరులో టి జి ఎస్ సి పి సి ఆర్ మెంబర్ వందన గౌడ్ ఆకస్మిక తనిఖీ

### అంగన్వాడీ, చిల్డ్రన్స్ హోమ్ పరిశీలన పిల్లలకు పలు సూచనలు

### జిల్లా కలెక్టర్ అంకితని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వందన గౌడ్





**కొత్తగూడెం ఆగస్టు 7 (స్పై న్యూస్ ):**తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్ రైట్స్), హైదరాబాద్ విజిట్ లో భాగంగా మెంబర్ శ్రీమతి కంచర్ల వందన గౌడ్ మణుగూరు ప్రాజెక్ట్ లోని శేషగిరి నగర్ అంగన్వాడీ కేంద్రమును సందర్శించి, అన్ని ప్రోటోకాల్ కార్యక్రమములనందు పాల్గొనడం జరిగింది. ముందుగా ప్రాథమిక పాఠశాల విద్య, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, బాలలకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిష్టర్లు, బాలల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా చిన్నారులకు అందిస్తున్న పోషకాహార నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకుని, చిన్నారులను ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు.తదుపరి చెల్లింపూర్ (బాలికల),మణుగూరు నందు సందర్శించి, పరిశీలించారు. వారికి గల వసతులను పరిశీలించడం బాలికల చదువులు, వారి కి గల నైపుణ్యాలను, ఇబ్బందుల గురించి వారిని అడిగి తెలుసుకోవడం చిల్డ్రన్ హోమ్ లో ఉంటున్న బాలికలను దండించ వద్దని ఆదేశించడమే కాకుండా బాలికల తో స్నేహపూర్వకంగా మెలగాలని వారికి ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సలహాలు సూచనలు చేశారు.బాలికలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకుని, బాలికలతో ఆత్మీయంగా మాట్లాడి వారి అభ్యాసాన్ని పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిస్సా రాష్ట్రాలకు సరిహద్దు కలిగి ఉన్న కారణంగా ఎక్కువగా వలస కార్మికులు మన జిల్లాకు రావడం బాల వలసలు ఎక్కువగా జరుగుతుండటవల్ల ఆ మూడు రాష్ట్రాల సంబంధిత అధికారులతో కన్వర్జెన్స్ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమం నందు జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి జె.యం. స్వర్ణలత , గౌరవ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ శ్రీమతి సుమిత్ర దేవి,అంబేడ్కర్, మణుగూరు ప్రాజెక్ట్ సిడి పి ఓ శ్రీమతి. జయలక్ష్మి,మణుగూరు ప్రాజెక్ట్ ఐసీడీఎస్ సూపర్వైజర్, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి శ్రీమతి. హరిక కుమారి సిబ్బంది, డిసి పి యూ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిలిచిపోనున్న యాప్ ఆధారిత సేవలు..

**నిరవధిక సమ్మెకు గిగ్ వర్కర్ల పిలుపు**

**హైదరాబాద్, ఆగస్టు 7:**తెలంగాణలో యాప్ ఆధారిత వాహన, ఫుడ్ డెలివరీ సేవలకు శనివారం నుంచి బ్రేక్ పడనుంది. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి క్యాబ్ సర్వీసులతో పాటు స్విగ్గీ, జొమాటో, జెప్టో వంటి ఫుడ్ డెలివరీ సేవలు రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోనున్నాయి. ఆగస్టు 8 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు గిగ్ వర్కర్ల 'జాయింట్ యాక్షన్ కమిటీ' (జేఏసీ) ప్రకటించింది. హైదరాబాద్ నాంపల్లిలోని గిగ్ ఆఫీసులో సమావేశమైన 16 సంఘాల ప్రతినిధులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సరైన స్పందన లేకపోవడంతోనే సమ్మెకు దిగుతున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు. గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫారం వర్కర్స్ రూల్స్‌ను అమలు చేయాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. యాప్ ఆధారిత రవాణా సేవలకు కనీస ఛార్జీ, కిలోమీటర్‌కు, నిమిషానికి న్యాయపరమైన ఛార్జీలను నోటిఫై చేయాలని కోరుతున్నారు. మోటార్ వెహికల్ అగ్రిగేటర్ మార్గదర్శకాలకు అనుగుణంగా కనీస ఛార్జీలు నిర్ణయించి, డ్రైవర్లు, డెలివరీ సిబ్బందికి స్థిరమైన ఆదాయం లభించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమతో సమావేశమై పలు హామీలు ఇచ్చారని, వాటిని ఇంతవరకు నెరవేర్చలేదని జేఏసీ నేతలు గుర్తు చేస్తున్నారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రత్యేక యాప్‌ను తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారని, కానీ ఆ హామీలు అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ సంస్థలు అమలు చేస్తున్న అన్యాయమైన ఛార్జీల వల్ల తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని, అందుకే సమ్మె తప్ప మరో మార్గం లేదని వారు స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 16 సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని, ప్రజలు తమకు సహకరించాలని వారు కోరుతున్నారు. ఈ సమ్మెతో ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ప్రయాణికులు, ఫుడ్ డెలివరీ సేవలపై ఆధారపడిన వారు ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

# 10న నాగార్జునసాగర్‌లో వరుణయాగం

**హైదరాబాద్, ఆగస్టు 7:**రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి నదులు, జలాశయాలు జలకళ సంతరించుకోవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం వరుణ యాగం నిర్వహించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆగస్టు 10వ తేదీన ఉమ్మడి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ ప్రాంగణంలో ఈ యాగం వైభవంగా జరగనుంది. ఎల్ నినో ప్రభావం నుంచి విముక్తి కలిగి, కృష్ణా-గోదావరి నదులతో పాటు రైతాంగం సుభిక్షంగా ఉండాలనే ప్రత్యేక సంకల్పంతో ఈ మహా క్రతువును చేపడుతున్నారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన వేద పండితులు, అర్చకులతో పాటు మొత్తం 108 మంది రుత్వికులు 11 హోమకుండాలలో ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. యాగ పూర్ణాహుతి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొననున్నారు. రాష్ట్ర శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ మహా వరుణ యాగాన్ని నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని యాదగిరిగుట్ట దేవస్థానం పాలక మండలి చైర్మన్ తెలిపారు.

# టీజేఎస్ కు ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించాలి...



**నాగర్ కర్నూల్ ఆగస్టు 7( స్పైన్యూస్)** రాష్ట్రంలో త్వరలో జరగబోయే మహబూబ్ నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉమ్మడి జిల్లాలో పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మహాకూటమి లో భాగంగా తెలంగాణ జన సమితికి కేటాయించాలని టీజేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ మోసలి శ్యాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి పొత్తులో భాగంగా టీజేఎస్ కృషి చేయడం జరిగిందని రాబోయే పట్టా బద్దుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలపకుండా మహాకూటమి జన సమితికి కేటాయించాలని కోరారు. టీజేఎస్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం జరిగిందని ప్రభుత్వ ఏర్పాటుకు అన్ని విధాలా సహకరిస్తూ ముందుకు సాగుతున్న తమ పార్టీకి మిత్రద్రోహం చేయకుండా తమకు అవకాశం కల్పించాలని కోరారు టీజేఎస్ ప్రజా సమస్యలపై నిరుద్యోగం విద్యా పట్టాభద్రుల హక్కుల కోసం పోరాడుతుందని వివరించారు. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు

# హైదరాబాద్‌లో 'నో టాలరెన్స్' జోన్లు.. ట్రాఫిక్ రద్దీకి చెక్

**హైదరాబాద్, ఆగస్టు 7:**హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన రహదారులపై ఇష్టారాజ్యంగా వాహనాలను నిలిపివేయడాన్ని అరికట్టేందుకు నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను నో టాలరెన్స్ జోన్లుగా ప్రకటించే ప్రతిపాదనను ముందుకు తీసుకొచ్చారు. ఈ జోన్లలో రహదారులపై వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, మున్సిపల్ అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే అక్రమ పార్కింగ్‌ను పూర్తిగా నియంత్రించడం ద్వారా నగరంలో వాహనాల రాకపోకలను వేగవంతం చేయడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు పేర్కొంటున్నారు.పురపాలక శాఖ ఆదేశాల మేరకు బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధ్యక్షతన హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హుమ్టా) వర్కింగ్ గ్రూప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, హుమ్టా ఎండీ బి. జీవన్‌బాబు, జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని జోనల్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నగర ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అమలు చేయాల్సిన పలు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా రద్దీ ప్రాంతాల్లో ఆధునిక పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. చార్మినార్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ తరహాలో నెక్లెస్ రోడ్‌తో పాటు ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానంలో మల్టీలెవల్ పార్కింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. దీంతో రహదారులపై అక్రమ పార్కింగ్ తగ్గి ట్రాఫిక్ ప్రవాహం మెరుగుపడుతుందని అధికారులు భావిస్తున్నారు.పాదచారుల భద్రతకు కూడా ప్రాధాన్యం ఇస్తూ పలు కొత్త ప్రతిపాదనలు చేశారు. ఆరాంఘర్ చౌరస్తాలో స్కైవాక్నిర్మించడంతో పాటు బండ్లగూడ ఆరె మైసమ్మ దేవాలయం వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించనున్నారు. అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వరకు రహదారిని విస్తరించి సర్వీస్ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు. అలాగే మెహిదీపట్నం నుంచి పంజాగుట్ట మీదుగా కూకట్‌పల్లి వరకు, మరోవైపు నానల్‌నగర్ నుంచి టోలిచౌకి వరకు రహదారి ఆక్రమణలను తొలగించి పాదచారుల కోసం నిరంతర కాలిబాటలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.ట్రాఫిక్ ప్రమాదాలకు కారణమవుతున్న సమస్యాత్మక యూటర్న్‌ల వద్ద ప్రత్యేక బారికేడ్లు, డివైడర్లను ఏర్పాటు చేసి వాహనాల కదలికలను క్రమబద్ధీకరించనున్నారు. ఉప్పల్ కూడలిలో ఏర్పాటు చేసిన నమూనా తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద కూడా స్కైవాక్ లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ప్రతి ప్రధాన రహదారిపై కంట్రోల్డ్ ఆన్-స్ట్రీట్ పార్కింగ్ సదుపాయాలను కల్పించడం ద్వారా పార్కింగ్‌ను తగ్గించాలని అధికారులు భావిస్తున్నారు.నగర మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రద్దీ కూడళ్లలో ఉన్న 11 కేవీ, 33 కేవీ విద్యుత్ లైన్లను దశలవారీగా భూగర్భ కేబుళ్లుగా మార్చే ప్రతిపాదన కూడా సమావేశంలో చర్చకు వచ్చింది. రహదారి విస్తరణ, పాదచారుల సౌకర్యాలు, పార్కింగ్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమన్వయంతో అమలు చేస్తే హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదనలకు తుది ఆమోదం లభించిన తర్వాత దశలవారీగా అమలు చేపట్టే అవకాశముంది.

# ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 7:**ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు."ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

# బిజినెస్

## రూ.1.5 లక్షలు దాటిన పుత్తడి.. రూ.2,500 పెరిగిన పదిగ్రాముల ధర



**న్యూఢిల్లీ :** బంగారం ధరలు మళ్లీ పుంజుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన గోల్డ్ ధర రూ.1.50 లక్షల పైకి చేరుకున్నది. వరుసగా రెండోరోజూ బుధవారం ఒకేరోజు 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.2,500 లేదా 1.7 శాతం ఎగబాకి రూ.1.50 లక్షలుగా నమోదైంది. అంతకుముందు ఇది రూ.1,47,500గా ఉన్నట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. జూలై 6న నమోదైన రూ.1,50,650 తర్వాత ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. బంగారంతోపాటు వెండి ధరలు పరుగులు పెట్టాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి ఏకంగా రూ.6,200 ఎగబాకి రూ.2,32,700కి చేరుకున్నది. దీంతో వెండి ధరలు నెల గరిష్ఠ స్థాయికి చేరుకున్నట్టు అయింది. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేదానిపై అమెరికా-ఇరాన్ దేశాల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉండటం, ఇంధన ఆధారిత ద్రవ్యోల్బణంపై ఆందోళనలు తగ్గుముఖం పట్టడం, ఫెడరల్ రిజర్వు ద్రవ్య కఠినతరం అవుతుందనే అంచనాలు నెలకొనడంతో అతి విలువైన లోహాల ధరలు రివ్వున ఎగిశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 85.28 డాలర్లు లేదా 2.09 శాతం ఎగబాకి 4,162.76 డాలర్లకు చేరుకోగా, వెండి మూడు శాతం బలపడి 61.35 డాలర్లకు చేరుకున్నది.

## ఈవీ ఇండస్ట్రీలో 4 కోట్ల ఉద్యోగాలు!



**ముంబై :** విద్యుత్తు ఆధారిత వాహనాల (ఈవీ) రంగం.. 2030నాటికి 3-4 కోట్ల ఉద్యోగాలను సృష్టించే వీలున్నదని, ఏటా ఈ రంగంలో నియామకాలు 15-20 శాతం వృద్ధి చెందే అవకాశాలున్నాయని ఓ తాజా రిపోర్టు అంచనా వేసింది. ఇంజినీరింగ్, ఎనర్జీ సిస్టమ్స్, బ్యాటరీ టెక్నాలజీలలో నిపుణులైన ప్రతిభావంతులకు డిమాండ్ బాగా ఉన్నదని బుధవారం విడుదలైన ఈ నివేదిక చెప్పింది. దేశంలో టూవీలర్, ప్యాసింజర్ వాహన వినియోగదారులు ఈవీలను ఎక్కువగా కొనుగోలు చేస్తుండటం, తేలికపాటి వాణిజ్య వాహనాలతోపాటు ప్రజా రవాణా వ్యవస్థల్లోనూ ఈవీలకు ఆదరణ పెరుగుతుండటం.. ప్రత్యక్షంగా 15 శాతం, పరోక్షంగా 85 శాతం వరకు ఉద్యోగావకాశాలను పెంచుతున్నదని అడెకో ఇండియా తమ రిపోర్ట్‌లో పేర్కొన్నది.

# కేంద్రం కొత్త బిల్లు.. ఆ కంపెనీలకు 15 ఏళ్లు నో ట్యాక్స్!



కేంద్రం కొత్త బిల్లు.. ఆ కంపెనీలకు 15 ఏళ్లు నో ట్యాక్స్! దేశాన్ని ప్రపంచ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన పన్నులు, ఇతర చట్టాల (సవరణ) బిల్లు-2026లో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి సంబంధించిన ఆదాయపు పన్ను రాయితీలను గణనీయంగా విస్తరించాలని ప్రతిపాదించింది. పెట్టుబడులు పెంచడం, తయారీ రంగానికి ఊతమివ్వడం, విదేశీ పెట్టుబడిదారులకు పన్ను పరమైన స్పష్టత కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశంగా ప్రభుత్వం పేర్కొంది. ఇప్పటి వరకు పరిమిత కాలానికే ఉద్దేశించిన పన్ను మినహాయింపులను ఇప్పుడు 15 ఏళ్లకు పొడిగించాలని ప్రతిపాదించారు. ఈ మార్పు ప్రకారం, విదేశీ కంపెనీలు భారతీయ కాంట్రాక్ట్ తయారీ సంస్థలకు యంత్రాలు, క్యాపిటల్ ఎక్విప్‌మెంట్, టూలింగ్ వంటి పరికరాలను అందించి, భారత్‌లో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ చేపట్టే సందర్భంలో వచ్చే ఆదాయంపై 2040-41 ఆర్థిక సంవత్సరం వరకు పన్ను మినహాయింపు లభించనుంది. పరిశ్రమ ప్రతినిధులతో జరిగిన సంప్రదింపుల తర్వాత మొదట ప్రతిపాదించిన ఐదేళ్ల గడువును మరో పదేళు పెంచినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ రాయితీల పరిధిలో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్లు, సర్వర్లు, వాటి కీలక భాగాలు వంటి ఉత్పత్తులు ఉన్నాయి. దీంతో దేశీయ తయారీ సంస్థలపై మూలధన భారం తగ్గడంతో పాటు, అంతర్జాతీయ బ్రాండ్లు భారత్‌లో మరింత విస్తృతంగా తయారీ కార్యకలాపాలు చేపట్టే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి ఇది మరింత బలాన్ని చేకూర్చనుంది. అంతేకాదు, భారతీయ తయారీ యూనిట్లకు అవసరమైన విడిభాగాలను విదేశీ సంస్థలు సమీప గిడ్డంగుల్లో నిల్వ ఉంచినప్పుడు ప్రస్తుతం వర్తించే 2 శాతం పన్నును కూడా 15 ఏళ్లపాటు మినహాయించాలని బిల్లులో ప్రతిపాదించారు. దీని వల్ల సరఫరా వ్యవస్థ మరింత సమర్థవంతంగా మారడంతో పాటు, ఉత్పత్తి ప్రక్రియలో అంతరాయాలు తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, గ్లోబల్ ఫండ్ మేనేజర్లను భారత్‌కు ఆకర్షించేందుకు కూడా ప్రభుత్వం కీలక మార్పులు ప్రతిపాదించింది. ప్రస్తుతం విదేశీ ఫండ్ మేనేజర్లు భారత్‌లో కార్యకలాపాలు నిర్వహించాలంటే అనేక నిబంధనలు పాటించాల్సి ఉండగా, వాటిలో ఎక్కువ భాగాన్ని తొలగించాలని బిల్లు సూచిస్తోంది. అయితే భారతీయ పెట్టుబడిదారులు ఈ నిబంధనలను దుర్వినియోగం చేయకుండా తగిన రక్షణ చర్యలు మాత్రం కొనసాగనున్నాయి. ఈ చర్యలతో భారత్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు మరింత అనుకూల గమ్యస్థానంగా మార్చాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.

## గూగుల్‌కు ఉద్యోగులు జై

**న్యూఢిల్లీ :** ప్రముఖ ఇంటర్నెట్ సర్చ్ ఇంజిన్ గూగుల్ మరోసారి సత్తాచాటింది. దేశవ్యాప్తంగా ఉద్యోగులపై నిర్వహించిన సర్వేలో అత్యధిక మంది ఆకర్షణీయమైన సంస్థల్లో గూగుల్ తొలివరుసలో నిలిచింది. రాండ్‌స్టాడ్ ఎంప్లాయిర్ బ్రాండ్ రీసర్చ్(ఆర్ఈబీఆర్) 2026 పేరుతో నిర్వహించిన సర్వేలో అత్యధిక మంది ఉద్యోగులు తమకు గూగుల్ ఆకర్షణీయమైన సంస్థ అని స్పష్టంచేశారు. ఆ తర్వాత స్థానాల్లో టాటా గ్రూపు, అమెజాన్‌లు నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా 1.75 లక్షల మందితోపాటు భారత్ నుంచి 3,500 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూ పొందించింది. ఈ సందర్భంగా రాండ్‌స్టాడ్ ఇండియా ఎండీ నారాయణ్ అయ్యర్ మాట్లాడుతూ..సర్వేలో పాల్గొన్న మొత్తం ఉద్యోగుల్లో సగం మంది వచ్చే ఆరు నెలల్లో తమ కెరియర్‌ను మార్చుకోవాలని చూస్తున్నారన్నారు. భారత్‌లో ఉద్యోగ భద్రతకు నమ్మదగిన వేతనం, ప్రయోజనాలతోపాటు పనితీరుకు గుర్తింపు, వృత్తిపరమైన కొనసాగింపు అనేవి అత్యంత బలమైన పునాదులని చెప్పారు.

**ఉద్యోగులను ఆకర్శిస్తున్న టాప్-10 సంస్థలు..**

గూగుల్
టాటా గ్రూపు
అమెజాన్
సామ్‌సంగ్ ఇండియా
ఇన్ఫోసిస్
రిలయన్స్ ఇండస్ట్రీస్




ఐటీసీ గ్రూపు
హిందుస్థాన్ యూనిలీవర్
మహీంద్రా అండ్ మహీంద్రా
డెల్ టెక్నాలజీ లిమిటెడ్

ఇతర ముఖ్యాంశాలు..

ఉద్యోగ ఎంపికను ప్రభావితం చేసే అంశాల్లో పని-జీవిత సమతుల్యత(60 శాతం) అగ్రస్థానంలో కొనసాగుతున్నది. ఆ తర్వాత స్థానాల్లో సమాన అవకాశాలు(59శాతం), కెరియర్ వృద్ధి(55 శాతం) ఉన్నాయి.

దేశంలో 46 శాతం మంది ఉద్యోగులు వచ్చే ఆరు నెలల్లో ఉద్యోగం మారాలని యోచిస్తున్నారు.

గత ఆరు నెలల్లో 32 శాతం మంది సంస్థను వీడి ఇతర కంపెనీల్లో చేరారు.

ప్రస్తుతం హైబ్రిడ్ వర్క్ విధానం ప్రాధాన్యత కలిగిన నమూనాగా మారింది. 2026 చివరి నాటికి పూర్తి రిమోట్ వర్క్ 18 శాతానికి తగ్గనున్నది.

పనితీరు గుర్తింపు, కెరియర్ కొనసాగింపు, పారదర్శకమైన సమాచార మార్పిడి అనేవి ఉద్యోగ భద్రతకు అత్యంత బలమైన చోదకాలు.

డిజిటల్ రంగ నిపుణుల పోటీతత్వ జీతభత్యాలు, కెరియర్ వృద్ధి అవకాశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

# పాక్‌తో రెండో టెస్ట్.. విండీస్‌కు భారీ ఎదురుదెబ్బ




పాకిస్తాన్‌తో జరుగుతున్న రెండో టెస్టులో వెస్టిండీస్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు బ్యాటర్ బ్రాండన్ కింగ్ గాయం కారణంగా మ్యాచ్‌లో మిగిలిన భాగానికి దూరమయ్యాడు. ఆగస్టు 4న మూడో రోజు ఆట సందర్భంగా అతడికి తీవ్ర లోయర్ బ్యాక్ మసిల్ స్పాసమ్స్ వచ్చాయి.

పాక్ ఇన్నింగ్స్‌లో 75వ ఓవర్ సందర్భంగా బాబర్ ఆజమ్ రనౌట్‌లో కింగ్ కీలక పాత్ర పోషించాడు. బాబర్ సింగిల్ కోసం ప్రయత్నించగా, తిరిగి క్రీజులోకి రావాల్సి వచ్చింది. ఆ సమయంలో కవర్ ప్రాంతం నుంచి కింగ్ విసిరిన బంతి నేరుగా వికెట్లను తాకడంతో బాబర్ రనౌట్ అయ్యాడు.

అయితే ఈ అద్భుతమైన ఫీల్డింగ్ ప్రయత్నం కింగ్‌కు తీవ్ర గాయాన్ని మిగిల్చింది. బంతిని అందుకుని డైరెక్ట్ త్రో వేసే సమయంలో అతడు ఇబ్బందికరంగా ల్యాండ్ కావడంతో వెన్ను కండరాల్లో తీవ్ర నొప్పి వచ్చింది. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో అతడిని స్ట్రెచర్‌పై మైదానం నుంచి బయటకు తీసుకెళ్లారు. క్రికెట్ వెస్టిండీస్ వైద్య బృందం ప్రాథమిక పరీక్షల అనంతరం కింగ్‌కు లోయర్ బ్యాక్ మసిల్ స్పాసమ్స్ ఉన్నట్లు నిర్ధారించింది. వైద్య బృందం అతడిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. గాయం మరింత తీవ్రం కాకూడదనే ఉద్దేశంతో మిగిలిన మ్యాచ్‌కు అతడిని దూరంగా ఉంచారు. కింగ్ తొలి ఇన్నింగ్స్‌లో 46 పరుగులు చేశాడు. అతడి గైర్హాజరీ వెస్టిండీస్ బ్యాటింగ్ కూర్పుపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రెండో ఇన్నింగ్స్‌లో అతడు బ్యాటింగ్‌కు రాలేడు. కింగ్ లేని లోటు ఈ మ్యాచ్‌లో విండీస్ గెలుపోటములను శాశించే స్థితిలో ఉంది. ఆట నాలుగో రోజు విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో ఘోరంగా పతనమైంది. తొలి సెషన్ సమయానికి ఆ జట్టు 7 వికెట్లు కోల్పోయి 115 పరుగులు మాత్రమే చేసింది. జస్టిన్ గ్రీవ్స్ (3), షమార్ జోసఫ్ (9) క్రీజ్‌లో ఉన్నారు. మరో రెండు వికెట్లు పడితే విండీస్ ఇన్నింగ్స్ ముగుస్తుంది. సాజిద్ ఖాన్ (4 వికెట్లు), అలీ ఉస్మాన్ (3 వికెట్లు) విండీస్‌ను ఘోరంగా దెబ్బతీశారు. ప్రస్తుతం విండీస్ కేవలం 72 పరుగుల లీడ్‌లో ఉంది. ఈ మ్యాచ్‌లో విండీస్ ఓటమి తప్పించుకోవాలంటే ఏదైనా మహాద్భుతమే జరగాలి. రెండు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో తొలి టెస్ట్ గెలవడంతో విండీస్ 1-0 ఆధిక్యంలో ఉంది.

## చరిత్ర సృష్టించిన మిచెల్ మార్ష్.. తొలి క్రికెటర్



ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ అరుదైన ఘనత సాధించాడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సన్‌రైజర్స్ ఫ్రాంచైజీలకు (మూడు జట్లకు) ప్రాతినిధ్యం వహించిన తొలి క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. మార్ష్ ఇప్పటికే ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున.. ఇంగ్లండ్‌లో జరిగే ది హండ్రెడ్ టోర్నీలో సన్‌రైజర్స్ లీడ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. తాజాగా అతను దక్షిణాఫ్రికా టీ20 లీగ్ ఎస్ఏ20లోకి కూడా అడుగుపెట్టాడు. సీజన్-5 కోసం సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అతడిని జట్టులోకి తీసుకుంది. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్, సన్‌రైజర్స్ లీడ్స్, సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్.. ఈ మూడు గ్లోబల్ ఫ్రాంచైజీలకు ఆడిన తొలి ఆటగాడిగా మారాడు. కాగా, ఎస్ఏ20 2027 సీజన్‌కు సంబంధించి ఆరు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్లు, ప్రీ-ఆక్షన్ సైనింగ్‌లను ఖరారు చేశాయి. చాలామంది స్టార్ ప్లేయర్లు ప్రీ-ఆక్షన్ సైనింగ్స్‌లో భాగమయ్యారు. దర్బన్ సూపర్ జెయింట్స్ సామ్ కర్రన్‌తో, జోబర్గ్ సూపర్ కింగ్స్ జేసన్ హోల్డర్‌తో, ఎంఐ కేప్‌టౌన్ విల్ జాక్స్‌తో, పార్ల్ రాయల్స్ జో రూట్‌తో, ప్రిటోరియా క్యాపిటల్స్ ఫిల్ సాల్ట్‌తో ఒప్పందాలు చేసుకున్నాయి.

# స్పోర్ట్స్

## ఆంధ్రాలో సింధు అకాడమీ



**విశాఖపట్నం :** డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ పీవీ సింధు ఆంధ్రప్రదేశ్‌లో తన కలల అకాడమీని ఏర్పాటు చేస్తోంది. బుధవారం విశాఖపట్నంలో ఏపీ మంత్రి నారా లోకేశ్‌తో కలిసి అకాడమీకి శంకుస్థాపన చేసింది. అరిలోవ ప్రాంతంలోని తోటగరువులో 'సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్' నిర్మాణ పనులకు లోకేశ్ భూమిపూజ చేశారు. రాబోయే వందేండ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ అకాడమీని రూపొందిస్తున్నట్టు ఈ సందర్భంగా సింధు తెలిపింది. ఈ ప్రాజెక్ట్‌లో ఇండోర్ షూటింగ్ రేంజ్ సహా ఏడు క్రీడా విభాగాలు అందుబాటులో ఉన్నాయని, ఔత్సాహిక క్రీడాకారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపింది.

## తన్వి, శ్రీయాన్షి శుభారంభం



**అసన్ (కొరియా) :** భారత యువ షట్లర్ తన్వి శర్మ కొరియా మాస్టర్స్ టోర్నీని విజయంతో ఆరంభించింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్ పోరులో తన్వి.. 21-16, 21-15తో యువాన్ అన్ కి (చైనా)ని ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరింది. మరో మ్యాచ్‌లో హైదరాబాదీ వలిశెట్టి శ్రీయాన్షి 21-15, 21-14తో పై యు-పొ (తైవాన్)ను చిత్తుచేసింది. అష్మిత , ఇషారాణి, రక్షిత, మాన్సి కూడా ముందంజ వేయగా.. పురుషుల సింగిల్స్‌లోకిదాంబి శ్రీకాంత్‌తో పాటు కిరణ్ జార్జ్, రోహిత్ చౌహాన్, తరుణ్ మన్నెపల్లి ఫస్ట్ రౌండ్‌కే ఇంటిబాట పట్టారు.

# వరుణ్ తేజ్ ఈసారి హిట్ కొట్టాల్సిందే

మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా, రితికా నాయక్‌తో కలిసి నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఈసారి కొరియన్ కనకరాజు సినిమా అత్యంత కీలకంగా మారింది. వరుసగా వచ్చిన ఫ్లాపుల కారణంగా అతడి మార్కెట్ బాగా పడిపోయింది. మట్కా, ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున వంటి సినిమాలు ఒక్కదాన్ని మించి ఇంకోటి ఫ్లాప్ కావడంతో వరుణ్ మార్కెట్ దెబ్బతింది. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ స్వయంగా అంగీకరించాడు. అవన్నీ తనకు అనుభవాలుగా మిగిలాయని చెప్పాడు. ఇప్పుడు మాత్రం పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉన్నాయి. కొరియన్ కనకరాజు టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దాంతో పాటు యూనిట్ చేసిన ప్రచారం ప్రేక్షకులకు విస్తృతంగా చేరింది. విడుదలకు ముందే సినిమాకు బజ్ రావడం కొంత వరకు వరుణ్ తేజ్‌కు అదృష్టమనే చెప్పాలి. ఈ సినిమా దర్శకుడికి కూడా ఇటీవల కాలంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో ఈ సినిమా విజయం అతనికి అత్యవసరం. ఇక ఈ చిత్ర హీరోయిన్ రితికా నాయక్ ఇప్పటికే హిట్‌ల మీద ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రధానంగా హీరో–దర్శకుడి భవిష్యత్తును నిర్ణయించనుంది. వరుణ్ తేజ్ కు ఈసారి హిట్ తప్పనిసరి. బజ్, ప్రచారం, అంచనాలు అన్నీ కలిసొచ్చాయి. ఇప్పుడు ప్రేక్షకుల తీర్పే కీలకం. ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరియా బ్యాక్ డ్రాప్‌లో హారర్ యాక్షన్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుణ్ ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో నటించాడు.



## నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో‘ఫౌజీ’





అగ్ర కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’ ‘ఫౌజీ’ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఇటలీ విహారయాత్ర నుంచి తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న ‘ఫౌజీ’ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. డిసెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఈ సినిమా షూట్‌ను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభాస్ ఉన్నారట. అందుకోసం ఆగస్ట్ నెల మొత్తాన్ని ఈ సినిమాకే కేటాయించారని తెలిసింది. తాజా షెడ్యూల్ నాన్‌స్టాప్‌గా జరుగుతుందని, ప్రభాస్‌పై కొన్ని యాక్షన్ ఘట్టాలతో పాటు కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు ఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన–దర్శకత్వం: హను రాఘవపూడి.

## కార్తి జోడీగా?

ప్రస్తుతం తమిళనాడు రాజకీయ పరిణామాలకు కథానాయిక త్రిష కేంద్రబిందువుగా మారింది. మరోవైపు ఆమె రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. అయితే ఈ విషయాలేవీ పట్టించుకోకుండా కొత్త సినిమా సన్నాహల్లో త్రిష బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం కార్తి జోడీగా ఈ భామ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిసింది. మోహన్‌రాజా దర్శకత్వంలో కార్తి కొత్త చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం నయనతార, త్రిష పేర్లను ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నయనతార ప్రస్తు తం వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆమె డేట్స్ సర్దుబాటు అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. దాంతో ఈ సినిమాలో త్రిష ను నాయికగా ఖరారు చేయబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్న ది. ‘పొన్నియన్ సెల్వ న్’ చిత్రంలో కార్తి–త్రిష జోడీగా నటించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.






## అజిత్ రేసింగ్ జర్నీపై డాక్యుమెంటరీ

తమిళ అగ్ర హీరో అజిత్‌కు మోటార్‌స్పోర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ రేస్‌కార్ డ్రైవర్ అయిన అజిత్ ఇప్పటికే పలు అంతర్జాతీయ రేసింగ్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేసింగ్ జర్నీని ఆవిష్కరిస్తూ ‘గ్లాడియేటర్స్’ పేరుతో రూపొందించిన తాజా డాక్యుమెంటరీ త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. బుధవారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వంలో అజిత్ సతీమణి షాలిని ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. మోటార్‌స్పోర్ట్స్ ప్రయాణంలో అజిత్ ఎదుర్కొన్న సవాళ్లు, పట్టుదలతో లక్ష్యాలను ఛేదించిన సంఘటనలను ఈ డాక్యుమెంటరీలో చూపించామని, అజిత్ జీవితం తాలూకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తూ స్ఫూర్తివంతంగా ఉంటుందని దర్శకుడు ఏ.ఎల్.విజయ్ పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీకి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్నందించారు. ప్రస్తుతం అజిత్ తన 64వ చిత్రంలో నటిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి ‘డేర్‌డెవిల్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

# రూ.3.25లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధ విమానాలు

భారత వైమానిక దళం సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. 114 రఫేల్ మల్టీ రోల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. దాదాపు రూ. 3.25 లక్షల కోట్ల విలువైన ఈ మెగా డీల్‌పై ఫ్రాన్స్ నుంచి ఎట్టకేలకు స్పందన వచ్చింది. భారత్‌కు తాజాగా దీనిపై సమగ్ర సాంకేతిక, వాణిజ్య ప్రతిపాదనను (టెక్నికల్ అండ్ కమర్షియల్ ప్రపోజల్) సమర్పించింది. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, భారత వైమానిక దళానికి చెందిన అక్విజిషన్ వింగ్ ప్రస్తుతం ఈ ప్రపోజల్‌ను నిశితంగా పరిశీలిస్తున్నట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భారత్ ఈ ఏడాది మే నెలలో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్‌ను ఫ్రాన్స్‌కు పంపింది. దానికి ప్రతిస్పందనగానే ఆ దేశం ఇప్పుడు తమ పూర్తి ప్రతిపాదనను పంపింది. ఇందులో విమానాల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం, స్వదేశీకరణ అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు రక్షణ వర్గాలు వెల్లడించాయి. ఒప్పందంలోని మొత్తం 114 రఫేల్ ఫైటర్ జెట్లలో 94 విమానాల్ని భారత్‌లోనే స్థానిక భాగస్వాములతో కలిసి తయారు చేయాల్సి ఉంటుంది. దీని వల్ల పలు ప్రముఖ భారతీయ కంపెనీలకు పెద్ద మొత్తంలో వ్యాపార అవకాశాలు దక్కనున్నాయి.



### మేక్ ఇన్ ఇండియాకు మరింత ఊతం

ఈ ప్రతిపాదనలో అత్యంత కీలకమైన అంశం స్థానికంగా తయారీ. ఇది మేక్ ఇన్ ఇండియాకు మరింత ఊతం అందించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒప్పందం కింద 94 రఫేల్ యుద్ధ విమానాల్ని భారత్‌లో తయారు చేయాలి. ఇక్కడ ఫ్రాన్స్‌కు చెందిన డసో ఏవియేషన్, మిస్సైల్ తయారీ సంస్థ వీదీణా, ఇంజిన్ తయారీదారు సఫ్రాన్, రాడార్, ఎలక్ట్రానిక్స్ రంగంలోని థేల్స్ సంయుక్తంగా భారతీయ భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తాయి. ఈ ప్రాజెక్టు ద్వారా భారత పరిశ్రమలకు భారీ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా టాటా, లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ- ూడు) సహా పలు భారతీయ కంపెనీలకు రూ. 1.6 లక్షల కోట్ల విలువైన ఉత్పత్తి, సరఫరా వ్యాపార అవకాశాలు వస్తాయని అంచనా. ఇంకా ఈ ఒప్పందంలో భారత్ అభివృద్ధి చేసిన అస్త్ర (ూర్తీు) గగనతల క్షిపణుల అనుసంధానం, అలానే స్వదేశీ పరికరాల వినియోగంపై కూడా భారత్ ప్రత్యేకంగా డిమాండ్ చేసింది. మరి ఫ్రాన్స్ పంపిన ప్రతిపాదనలో ఈ అంశాలకు సంబంధించి ఎలాంటి వివరణ ఇచ్చిందోననే విషయాన్ని భారత అధికారులు పరిశీలిస్తున్నారు.

### తగ్గుతున్న మిగ్ యుద్ధ విమానాలు- రఫేల్ తప్పనిసరి!

ప్రస్తుత భారత వైమానిక దళం వద్ద ఉన్న రష్యాకు చెందినటువంటి పాత మిగ్ (వీఱ+) యుద్ధ విమానాల్ని దశల వారీగా సేవల నుంచి తప్పిస్తున్నారు. మరోవైపు ఇదే సమయంలో స్వదేశీ ూజూ మ్షీతీని- 1ూ, ూజూ మార్క్-2 విమానాల్ని తీసుకురావడంలో ఆలస్యమవుతోంది. వీటి ఉత్పత్తి, సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కొత్త యుద్ధ విమానాల అవసరం అనివార్యంగా మారింది. ఇప్పటికే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (వైమానిక దళం), నేవీ ఫోర్స్ (నౌకా దళం) కలిపి 62 రఫేల్ యుద్ధ విమానాల కోసం ఆర్డర్ ఇచ్చాయి. తాజా 114 రఫేల్ ఫైటర్ జెట్ల డీల్ కూడా అమలైతే దేశంలోని రఫేల్ విమానాల సంఖ్య ఏకంగా 176 కు చేరుతుంది. అదనంగా సముద్ర మార్గ ముప్పుల్ని ఎదుర్కొనేందుకు మరో 31 రఫేల్ మెరైన్ విమానాల్ని కొనుగోలు చేయాలని భారత నౌకాదళం ఇప్పటికే తమ నుంచి ప్రతిపాదన పంపింది. దీనికి కూడా ఆమోదం లభిస్తే దేశంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 200 దాటే అవకాశం ఉందని చెప్పొచ్చు. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలో భారత వైమానిక దళం సామర్థ్యాల పెంపుపై చేపట్టిన సమీక్ష తర్వాత ఈ రఫేల్ ప్రాజెక్టు వేగవంతం అయింది. దాదాపు 5 నెలల కిందటే డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (ఱూజ) కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇప్పుడు ఫ్రాన్స్ సమర్పించిన ప్రతిపాదనపై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత ఈ మెగా డిఫెన్స్ డీల్ తదుపరి దశకు వెళ్లనుంది.

## రైతుల కోసం కేంద్రం

### రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' పథకం

వ్యవసాయ అవశేషాలు, పశువుల వ్యర్థాలతో అదనపు ఆదాయం పొందేలా రైతులకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అవకాశం కల్పించింది. బయోగ్యాస్ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా రూ.23,731 కోట్ల వ్యయంతో 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. దేశీయంగా 'కంప్రెస్డ్ బయోగ్యాస్' (సీబీజీ) ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. రైతుల నుంచి సేకరించే పశువుల పేడ, వ్యవసాయ వ్యర్థాలకు డిమాండ్ పెరగడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. సీబీజీ ఉత్పత్తిదారులకు స్థిరమైన మార్కెట్ కల్పించేందుకు ప్రత్యేక కొనుగోలు విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అలాగే సీబీజీకి ప్రతి ఎంఎంబీటీయూకు రూ.2,110 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించింది. దీనివల్ల ఉత్పత్తిదారులకు దీర్ఘకాలిక ఆదాయ భరోసా లభించనుంది. కొత్తగా ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లకు రోజుకు ఒక టన్ను ఉత్పత్తి సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు మూలధన సాయం అందించనున్నారు. ఇప్పటికే ఉన్న ప్లాంట్ల విస్తరణకు కూడా ఈ సాయం వర్తిస్తుంది. ముడి పదార్థాల సేకరణ, సేంద్రియ ఎరువుల తయారీ, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధికి కూడా ప్రోత్సాహం లభించనుంది. సీబీజీ ప్లాంట్లను గ్యాస్ పైప్‌లైన్లతో అనుసంధానించేందుకు అవసరమైన మౌలిక వసతులకు మద్దతు ఇవ్వనున్నారు. ఎంఎస్ఎంఈ ఆధారిత ప్రాజెక్టులకు రుణ హామీ పథకం కూడా అమలు చేయనున్నారు. దీంతో పెట్టుబడులు పెరిగి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుందని కేంద్రం భావిస్తోంది.

## డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్..

భారత్ డేటా సెంటర్ రంగంలో వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సెంటర్ కేంద్రాల్లో ఒకటిగా నిలిచింది. విశాఖపట్నం భారీ స్థాయి కొత్త డేటా సెంటర్ ప్రాజెక్టులకు ఆకర్షణీయ గమ్యంగా మారుతోంది. ఈ విషయాలు నైట్ ఫ్రాంక్ విడుదల చేసిన తాజా నివేదికలో వెల్లడయ్యాయి. ప్రపంచంలోని 36 ప్రధాన డేటా సెంటర్ మార్కెట్లపై నిర్వహించిన అధ్యయనంలో ముంబయి ఆపరేషనల్ సామర్థ్యం పరంగా 15వ స్థానంలో నిలిచింది. అభివృద్ధి దశలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో 11వ స్థానాన్ని దక్కించుకుంది. హైదరాబాద్ ప్రస్తుతం 151 మెగావాట్ల సామర్థ్యంతో 27వ స్థానంలో ఉన్నా, 2.2 గిగావాట్లకు పైగా అభివృద్ధి ప్రణాళికలతో 19వ స్థానంలో నిలిచి వేగంగా విస్తరిస్తున్న కేంద్రంగా గుర్తింపు పొందింది. చెన్నై ఆగ్నేయాసియా ఇంటర్నెట్ ట్రాఫిక్‌కు కీలక కేంద్రంగా బలపడుతుండగా, బెంగళూరు గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, పరిశోధన సంస్థల పెట్టుబడులను ఆకర్షిస్తోంది. మరోవైపు పుణె, ఢిల్లీ ఎన్‌సీటీ ప్రాంతంలో కూడా డేటా సెంటర్ల సామర్థ్యం పెరుగుతోంది. రెండో శ్రేణి నగరాల్లో విశాఖపట్నం, జామ్‌నగర్ భారీ గ్రీన్‌ఫీల్డ్ డేటా సెంటర్ ప్రాజెక్టులకు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలు, సముద్రగర్భ కేబుల్ కనెక్టివిటీ ప్రణాళికలు ఇందుకు దోహదపడుతున్నాయని వెల్లడించింది. క్లౌడ్ సేవల వినియోగం పెరగడం, కృత్రిమ మేధ వినియోగం విస్తరించడం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదగడం వల్ల భారత్‌లో డేటా సెంటర్లకు డిమాండ్ మరింత పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ ఇండియా అభిప్రాయపడింది. విద్యుత్ సరఫరా, మౌలిక వసతుల విస్తరణ, వేగవంతమైన అనుమతులు ఉంటే రానున్న దశాబ్దంలో భారత్ ప్రపంచంలోనే కీలక డేటా సెంటర్ల కేంద్రంగా ఎదిగే అవకాశముందని పేర్కొంది.

## జేఈఈ తరహాలో నీట్




దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ పరీక్ష నిర్వహణలో సమూల మార్పులకు కేంద్రం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఉన్న పెన్- అండ్-పేపర్ విధానానికి స్వస్తి పలికి ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షగా మార్చే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్రం సుప్రీం కోర్టుకు తెలిపింది. ఎన్టీఏ స్థానంలో స్వతంత్ర, బలమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న పిటిషన్లపై జస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో నీట్-యూజీ ఆన్‌లైన్ విధానంలో నిర్వహణపై సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో కేంద్రం పలు విషయాలను ప్రస్తావించింది. జేఈఈ తరహాలో నీట్ నిర్వహణకు కసరత్తు చేస్తున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. నందన్ నీలేకని అధ్యక్షతన ఏర్పాటైన హైపవర్ టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల ఆధారంగానే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. కంప్యూటర్ ఆధారిత విధానంలోకి మారితే దానిని వీలైనంత త్వరగా అమలు చేయాలని వైద్యుల సంఘం తరఫున పిటిషనర్లు కోర్టును కోరారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు వివరించారు. అయితే కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సమాధానం ఇవ్వాలని వైద్యుల సంఘంతో సహా పిటిషనర్లను సుప్రీం కోర్టు గురువారం ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 19కి వాయిదా వేసింది.

### హైపవర్ టాస్క్‌ఫోర్స్ సిఫార్సుల ఆధారంగానే తుది నిర్ణయమన్న కేంద్రం

"నీట్ ఖ+ విషయంలో పెన్ -పేపర్ విధానం నుంచి కంప్యూటర్ ఆధారిత విధానానికి మారే అంశంపై ప్రస్తుతం సంబంధిత వర్గాలన్నీ చురుగ్గా పరిశీలన జరుపుతున్నాయి. ఇది జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (మెయిన్స్ -అడ్వాన్స్డ్ తరహాలో ఒకే దశలో లేదా రెండు దశల్లో ఉండవచ్చు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్ సిఫార్సులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది విధానాన్ని అనుసరిస్తాం. సాంకేతికత, అంతరిక్షం, ఇంటెలిజెన్స్, విద్యా రంగం, ప్రజా పరిపాలన వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన నిపుణులతో కూడిన ఈ టాస్క్ ఫోర్స్, విధాన మార్పునకు సంబంధించిన సాంకేతిక, భద్రతా, సమానత్వ, మౌలిక సదుపాయాలు, బోధనాపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలిస్తుంది." అని కేంద్రం అఫిడవిట్?లో పేర్కొంది.

ప్రశ్నపత్రాల లీకులు, వ్యవస్థాగత వైఫల్యాలను నిర్మూలించేందుకు జాతీయ అర్హత-ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణలో సమగ్ర మార్పులు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. ప్రశ్నాపత్రాల లీకులు, నకిలీ గుర్తింపు, కంప్యూటర్ వ్యవస్థలను తారుమారు చేయడం, ఇతర పరీక్షా సంబంధిత నేరాలను నేరంగా పరిగణించే 2024 చట్టాన్ని విస్తరిస్తూ, పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ చట్టం- 2026 తీసుకువచ్చామని కేంద్రం చెప్పింది. ఈ చట్టం ద్వారా పరీక్షల మోసానికి వ్యతిరేకంగా పార్లమెంటు చట్టపరమైన వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని కేంద్రం తెలిపింది.

### ముందే స్పష్టత ఇవ్వాలని ఇప్పటికే కేంద్రానికి విజ్ఞప్తి చేసిన వైద్యుల సంఘం

అటు ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ తరపున న్యాయవాది తన్వి దూబే ధర్మాసనానం ఎదుట హాజరయ్యారు. ఒకవేళ కంప్యూటర్ ఆధారిత విధానానికి మారే ప్రణాళిక ఉంటే, అది వీలైనంత త్వరగా జరగాలని ఆమె కోరారు. ఎందుకంటే ప్రస్తుతం విద్యార్థుల సన్నద్ధత పెన్- పేపర్ విధానం ఆధారంగానే సాగుతోందని తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పిన ధర్మాసనం, సంబంధిత పక్షాలను తమ సమాధానాలు, సూచనలను దాఖలు చేయాలని చెప్పింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా)లో సంస్కరణలు కోరుతూ =జీఱ ఎంపీ సుధాకర్ సింగ్ తరపున సీనియర్ న్యాయవాది పిజుష్ కాంతి రాయ్, న్యాయవాది సత్యం సింగ్ రాజ్‌పుత్ హాజరయ్యారు.

# యూపీఐపై ఛార్జీలకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్

ప్రతిపక్షాల నినాదాల మధ్య లోక్‌సభ ఎలాంటి చర్చ లేకుండానే గురువారం పలు బిల్లులను ఆమోదించింది. ముఖ్యంగా యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు విధించే బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఛార్జీలు విధించే అధికారం బ్యాంకులకు ఇచ్చేందుకు తీసుకువచ్చిన పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్-2007 చట్ట సవరణను లోక్‌సభ ఆమోదించింది. అనంతరం శుక్రవారానికి వాయిదాపడింది.



ఉదయం 11 గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే విపక్ష ఎంపీలు ఆందోళనకు దిగారు. అయోధ్య రామమందిరంలో కానుకల చోరీ, విద్యార్థులపై పోలీసు చర్య అంశాలపై హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విపక్షాల నినాదాలతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టకుండానే స్పీకర్ సభను మధ్యాహ్నం 2గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా సభలో అదే పరిస్థితి కొనసాగింది.

ఈ క్రమంలోనే ఖూ×సహా ఇతర నోటిఫైడ్ డిజిటల్ చెల్లింపులపై బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లు ఛార్జీలు వసూలు చేసేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బిల్లును విపక్షాల నినాదాల మధ్యే ఎలాంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. 2007నాటి పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టాన్ని సవరించారు. యూపీఐ, రూపే డెబిట్ కార్డుతో చేసే డిజిటల్ చెల్లింపులపై వీఱ= ఛార్జీలు విధించకుండా ఉన్న నిబంధనను తొలగించారు. ఇకపై ఏ డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు ఉండాలో కేంద్రమే నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించనుంది. డిజిటల్ పేమెంట్ వ్యవస్థను నడిపే బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు ఆదాయం కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం బిల్లులో సవరణలు చేసింది.

### ట్యాక్సేషన్, ఇతర చట్టసవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదం

ఆ తర్వాత ట్యాక్సేషన్, ఇతర చట్టసవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదం తెలిపింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు భారత్?లో ఎలక్ట్రానిక్స్ వస్తువులను ఉత్పత్తి చేయడానికి కాంట్రాక్ట్ తయారీదారుని నియమించుకునే విదేశీ కంపెనీలకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆదాయపు పన్ను మినహాయింపును ఈ బిల్లు 2040-41 వరకు పొడిగిస్తుంది. ఈ బిల్లులో పేర్కొన్న నిర్దిష్ట ఎలక్ట్రానిక్ వస్తువుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్లు, టాబ్లెట్‌లు, సర్వర్లు వాటి కీలక భాగాలు, అనుబంధ పరికరాలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలకు విడిభాగాల సరఫరాకు మద్దతుగా, కస్టమ్స్ గిడ్డంగుల్లో విడిభాగాలను నిల్వ చేసి, వాటిని భారత్?లోని కాంట్రాక్ట్ తయారీదారుకు సరఫరా చేసే విదేశీ కంపెనీలకు 2040-41 వరకు 15 సంవత్సరాల పాటు ఆదాయపు పన్ను (ఐటీ) మినహాయింపును ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది.

ఇంకా భారతీయ డేటా సెంటర్లను ఉపయోగించే విదేశీ క్లౌడ్ కంపెనీలకు ఉన్న అనుమతి, నోటిఫికేషన్ అవసరాలను కూడా ఈ బిల్లు తొలగిస్తుంది. భారతీయ డేటా సెంటర్లను కేవలం ప్రత్యక్ష యాజమాన్యం కింద కాకుండా, లీజు ప్రాతిపదికన నిర్వహించాలని కూడా ఇది ప్రతిపాదిస్తోంది. ప్రపంచ పెట్టుబడులు, తయారీ, వ్యాపారాలు భారతదేశానికి వచ్చి స్థిరపడటానికి మరింత ఆకర్షణీయమైన ప్రదేశంగా మార్చడమే ఈ బిల్లులోని ప్రతిపాదనల ఏకైక లక్ష్యమని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ఆమోదం పొందిన ఏడో బిల్లు ఇది. అయితే, ఎలాంటి చర్చ లేకుండా ఆమోదం పొందిన ఐదో బిల్లు ఇది. పేపర్ లీక్ నిరోధక చట్టాన్ని సవరించే బిల్లుపై సభ 10 గంటల పాటు చర్చించి ఆమోదించింది. అటు జాతీయ గేయం 'వందేమాతరం'ను అవమానించడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించే బిల్లుపై ఇద్దరు సభ్యులు పాల్గొనగా, దానిపై క్లుప్తంగా చర్చ జరిగిన తర్వాత ఆమోదించింది.

## ప్రధాని మోదీకి ఫోన్ చేసిన ఇజ్రాయెల్ ప్రధాని

**ఇరుదేశాల పురోగతిపై చర్చ**

**ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతంపై చర్చలు**

**పశ్చిమాసియాలోని పరిణామాలపై ఆరా**

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఒక కీలక పరిణామం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. పశ్చిమాసియాలోని ప్రస్తుత పరిణామాలపై నెతన్యాహుతో మోదీతో చర్చించారు. మోదీకి ఫోన్ చేసిన నెతన్యాహు ఇరుదేశాల ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసేలా చర్చలు జరిపారు. భారత్- ఇజ్రాయెల్ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధించిన స్థిరమైన ప్రగతిని నేతలు సమీక్షించారు.

రెండు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించారు. అయితే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నుంచి తనకు ఫోన్?కాల్? వచ్చినట్లు మోదీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఆ కాల్ సంభాషణలో ఇరుదేశాల మధ్య సంబంధించిన పురోగతిపై సమీక్షించామని తెలిపారు. పశ్చిమాసియాలో ప్రస్తుత పరిస్థితులపై అభిప్రాయాలను పంచుకున్నామని చెప్పారు.

కాగా, భారత్, ఇజ్రాయెల్ దేశాలు పలు కీలక రంగాల్లో తమ సహకారాన్ని విస్తరిస్తూనే వస్తున్నాయి. ఇటీవల జూలై ప్రారంభంలో, ఇరు దేశాలు ప్రతిపాదిత స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఖీూా) కోసం రెండో విడత చర్చలను ముగించాయి. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో పరస్పర సమగ్రమైన ఒప్పందాన్ని త్వరగా ముగించే దిశగా కృషి చేస్తామని పునరుద్ఘాటించాయి. పశ్చిమాసియాలో సంఘర్షణ ఉన్నప్పటికీ భారత్-ఇజ్రాయెల్ సంబంధాలు అద్భుతమైన పథంలో కొనసాగుతున్నాయని భారత్?లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ కొద్దిరోజుల క్రితం పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సంఘర్షణ ఉన్నప్పటికీ, రక్షణ, మౌలిక సదుపాయాలు, ఆర్థిక, వాణిజ్య రంగాల్లో భారత్?తో విస్తరిస్తున్న సహకారమే ఈ పథానికి కారణమని అజార్ పేర్కొన్నారు. గత మూడేళ్లుగా ద్వైపాక్షిక భాగస్వామ్యం బలోపేతం అవుతూనే ఉందని, ఇరు దేశాలు పలు రంగాల్లో తమ సంబంధాలను మరింతగా పెంచుకుంటున్నాయని ఆయన తెలిపారు. భారత్-ఇజ్రాయెల్ దేశాల మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో అత్యున్నత స్థాయి ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంగా రూపాంతరం చెందాయి. 1950లో భారతదేశం ఇజ్రాయెల్‌ను గుర్తించినప్పటికీ, 1992లోనే ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు ఏర్పడ్డాయి. నాటి నుండి నేటి వరకు రక్షణ, సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో ఈ బంధం విపరీతంగా బలపడింది. 2026 ఫిబ్రవరి 25-26 తేదీలలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌లో అధికారిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఇరు దేశాల బంధాన్ని శాంతి, ఆవిష్కరణలు, శ్రేయస్సు కోసం ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచారు. ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ, ప్రపంచంలో తమకున్న అత్యంత సన్నిహిత మిత్రులలో ప్రధాని మోదీ ఒకరని కొనియాడారు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్‌కు భారత్ అందిస్తున్న మద్దతు ఎంతో విలువైనదని ఆయన పేర్కొన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137